జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 14 | జూన్ | 2025 | పేజీలు: 17




వైకల్యం గుర్తించి శస్త్ర చికిత్సలు చేయడానికి

## ప్రత్యేక చొరవ చూపాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 13(ప్రజా జ్యోతి):** వైకల్యం కలిగిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించినట్లయితే గౌరవప్రదమైన జీవితాన్ని ఇచ్చిన వారమవుతామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికారాబాద్, పూడూర్ మండలాలకు చెందిన వైద్య అధికారులు, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు ముందస్తు వైకల్య పరీక్షలు నిర్వహించడంపై అవగాహన గావించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల్లో పుట్టుకతోనే కాకుండా ఇతరత్రా కారణాలవల్ల వైకల్యం పొందిన వారిని గుర్తించి శస్త్ర చికిత్సలు చేయించడానికి ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. వైకల్యం కలిగిన వారిని గుర్తించి ఉచిత శస్త్ర చికిత్సలు చేయించడం మనం అందరము అదృష్టంగా భావించాలని కలెక్టర్ ..మిగతా 2లో





కోస్గి,గుండుమాల్ మండలాల్లో

## సుడిగాలి పర్యటన







### గుండుమాల్ ఇంటిగ్రేటెడ్ మండల కంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్13:గుండుమాల్ మండలం కేంద్రం లో నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ మండల కంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.కోస్గి మండలం లో శుక్రవారం సుడిగాలి పర్యటన సందర్బంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గుండు మాల్ మండల కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని బేస్ మెంట్ లెవెల్ పరిశీలించారు. అలాగే బొగరం గ్రామ పంచాయతీ లో పాఠశాలలో పనులను పర్యవేక్షించడం జరిగింది. బొగరం నుండి అంలికుంట్ల రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.కడంపల్లి నుండి హనుమాన్ పల్లి గ్రామ లకు కలుపుతూ బ్రిడ్జ్ నిర్మాణం పనులను పరిశీలించి అక్టోబర్ వరకు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తమాన్ని అధికారులు కలెక్టర్ గారికి తెలిపారు. తోగపూర్ గ్రామం నుండి పందిరి హనుమాన్ గ్రామ పంచాయతీ వరకు 4 కిలోమీటర్ రోడ్డు నిర్మాణ పనులను ఆగస్టు మొదటి ..మిగతా 2లో

ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు

## శుభ్రంగా ఉంచుకోవాలి

### నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి

**100 రోజుల ప్రణాళికలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీలో డెంగ్యూ, మలేరియా నివారించుటకు అవగాహన ర్యాలీ**

**పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు**




**రాజేంద్రనగర్, జూన్ 13 (ప్రజా జ్యోతి):** ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళిక లో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీలో డెంగ్యూ, మలేరియా నివారణ కొరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ..మిగతా 2లో

కబ్జాలో ఉన్న అసైన్డ్ రైతులకు

## పట్టాలు ఇవ్వాలి



### సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య

**భూ సమస్యలపై తహసిల్దార్ అయ్యప్పకు వినతి**

**అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**

**నిషేధిత జాబితాలోంచి భూములకు విముక్తి కలిగించాలి**

**యాచారం, జూన్ 13 (ప్రజాజ్యోతి):** పెండింగ్ భూముల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం ..మిగతా 2లో

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రవేశాలను

## నిరుపేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూన్ 13(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట( శామీర్ పేట) కాలేజి 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు సంబంధించిన కరపత్రం, గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మహిళా విద్య దేశాభివృద్ధికి తోడ్పాటు నందిస్తుందని, మహిళా విద్యతో ఆ కుటుంబమే కాదు, ఆ ప్రాంతం, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని ..మిగతా 2లో

# కోస్గి,గుండుమాల్ మండలాల్లో సుడిగాలి పర్యటన

**మొదటి పేజీ తరువాయి...**

వారం వరకు పూర్తి చేయాలని సూచించారు. కోస్గి మండలం సర్జఖాన్ పేట్ లో జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల పనులను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. ఉదయం బ్రేక్ ఫస్ట్ ఇచ్చారా లేదా అనే విషయాన్ని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను ఇవ్వాలని అలాగే పాఠ్యపుస్తకాలను మరియు నోటు పుస్తకాలను అందించాలని ఆదేశించారు. గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య ఇప్పుడున్న



విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పోతిరెడ్డి పల్లి నుండి గుండాల్ వయా సర్జఖాన్ పేట్ రోడ్లను పరిశీలించారి.

పోతిరెడ్డిపల్లి నుంచి జిన్నారం రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరిత్తగతినా కొడంగల్ నియోజకవర్గం లో పంచాయతీరాజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంబడి సంబంధిత అధికారులు కోస్గి ఎంపీడీవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలోని ప్రవేశాలను

# నిరుపేద మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సాంఘిక సంక్షేమ హాస్టలలోని ప్రవేశాలను సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ....మా కళాశాలలో బిఎస్సీ-(బిజెడ్సీ, ఎంజెడ్సీ, ఎం.ఎస్.డి.ఎస్, ఎం.ఎస్.సీ.ఎస్, ఏఐఎంఎల్), బి.కాం (కంప్యూటర్స్, బిఏ) కోర్సులలో సీట్లు కలవని, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు ఈ కోర్సులకు అర్హులు. ఈనెల 23/06/2025 లోపు



అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ( వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారు - రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల వారు లక్షా యాభై వేల రూపాయలకు మించకుండా), ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, ఎనిమిది పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కళాశాల శామీర్ పేటలోని సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఎదురుగా కలదు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని, మరింత ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అడ్మిషన్స్ కోఆర్డినేటర్ డాక్టర్ స్రవంతి కలిశారు.

### ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరు

# శుభ్రంగా ఉంచుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మున్సిపాలిటీ శానిటరీ సిబ్బందితో ఆయిల్ బాల్స్ వేసి, ప్రతి ఇంట్లో నీరు నిల్వ ఉన్నచోట డెమో పాస్ కెమికల్ స్ప్రే చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

వర్షాకాలం కావడంతో వర్షాలు పడి నీరు నిలవడం వల్ల అక్కడ దోమలు, ఈగలు చేరి అంటి వ్యాధులు ప్రభులే అవకాశం ఉందని అన్నారు. నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా చూసుకోవాలన్నారు. పాత






టైర్లు,ట్యూబ్ లు, పాత డబ్బాలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ మేనేజర్ నాగేంద్రబాబు, డిఈఈ నరేష్, ఏఈ శ్రీనివాస్, హెచ్ఈఓ శ్రీధర్, వార్డు అధికారులు, జవాన్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### వైకల్యం గుర్తించి శస్త్ర చికిత్సలు చేయడానికి ప్రత్యేక చొరవ చూపాలి



**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. శస్త్ర చికిత్సల సందర్భంలో ఉచిత భోజన, రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చికిత్సలు చేసేందుకు వీలుగా గ్రామాల్లో ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకునే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. వైకల్యం ఉన్నవారికి శస్త్ర చికిత్సలతో పాటు ప్లాస్టిక్ సర్జరీ లు కూడా ఉచితంగా చేయడానికి ముందుకు వచ్చిన ఆకర్ ఆశ చారిటేబుల్ ట్రస్ట్ ను కలెక్టర్ అభినందించారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరవణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రవీణ్, వైద్యాధికారులు శాలిని, నిఖిల్, మహమ్మద్, సౌమ్య, కృప, దేవిక లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

### రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి

### చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య





**చేవెళ్ల జూన్ 13(ప్రజా జ్యోతి):** గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి, దేవరంపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. గొల్లపల్లి గ్రామంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 34 దరఖాస్తులు వచ్చాయని దేవరంపల్లి గ్రామంలో నయబ్ తహసిల్దార్ రాజేంద్ర నిర్వహించిన రెవెన్యూ సదస్సు 10 దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తెలిపారు. భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులో గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, లొంక శ్రీనివాస్ గౌడ్, విగ్నేష్ గౌడ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలో ఉన్న అసైన్డ్ రైతులకు పట్టాలు ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి...**

యాచారంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ అయ్యప్పకు వినతి అందజేశారు. అనంతరం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య మాట్లాడారు. యాచారం రెవెన్యూ పరిధిలో పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భూదాన్, గైరాన్, పోరంబోకు అసైన్డ్ భూ సమస్యలు పరిష్కరించాలని వినతిలో విన్నవించారు. గతంలో అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులు ఎందరో ఉన్నారని ఇప్పటికీ రైతుల వివరాలు కబ్జాలో నమోదు చేయకపోవడంతో రైతులు ఎన్నో పర్యాయాలు అధికారుల్ని ఆశ్రయించిన ఫలితం మాత్రం కనబడడం లేదన్నారు. ఇకనైనా కబ్జాలో ఉన్న అసైన్డ్ భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కుటుంబాల్లోనూ, అద్దె ఇళ్లల్లోనూ జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజలు.. ఇళ్ళు, ఇళ్ల స్థలాలు లేక జీవనం కొనసాగిస్తున్నారని అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. నిషేధిత జాబితాలో వున్న రైతుల భూములకు విముక్తి కల్పించాలని విరాసత్, కోనుగోలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడిగా పెండింగ్ లో ఉన్న అనేక మంది రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతో భూ సమస్యల పరిష్కారానికి రైతుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని భూ సమస్యల్ని సదస్సులోనే పరిష్కరించాలని అన్నారు. వినతి అందజేసిన వారిలో పలువురు నాయకులు, రైతులు ఉన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలి

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**మంత్రి శ్రీహరిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే**



**నందిగామ, జూన్ 13(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆకాంక్షించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గంలో చేరి ప్రమాణ స్వీకారం చేసిన విషయం విదితమే. తాజాగా రాష్ట్రంలో నూతన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరికి క్రీడా, యువజన, మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖలు కేటాయించడం హర్షించదగ్గ విషయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. 30 సంవత్సరాలుగా శ్రీహరి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్నందువల్ల సామాన్యమైన వ్యక్తి శ్రీహరికి మంత్రి పదవి రావడం మక్తల్ నియోజకవర్గంతో పాటు యావత్తు రాష్ట్రమంతా ప్రజలు సంతోషంతో ఉన్నారన్నారు. నూతనంగా మంత్రి పదవి చేపట్టినటువంటి వాకిటి శ్రీహరికి రాబోయే రోజుల్లో కేటాయించిన శాఖలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించి మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ముదిరాజుల ముద్దుబిడ్డగా పేరుగాంచిన శ్రీహరికి సామాజిక న్యాయం దక్కిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అందరికీ సమన్యాయం చేస్తున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# వేసవి కాల ఉచిత శిక్షణ శిబిరం. ఎస్ పి ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 11 ఏళ్లుగా ఉచిత శిక్షణ శిబిరం

**వివిధ కోర్సులపై శిక్షణ ఏర్పాటుచేసిన .శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సాంటిరెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్ జూన్ 13(ప్రజా జ్యోతి)**వేసవి కాలం సెలవుల్లో భాగంగా విద్యార్థుల యొక్క సమయం వృధా కాకుండా వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి ఏటా వేసవి కాలం ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తుంది. ఈ ఏటా గాజులరామారంలోని ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ 11వ సంవత్సరం ఉచిత శిక్షణ శిబిరానికి వేదిక అయింది. ఇందులో భాగంగా లివిద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, చేతి వ్రాత, కంప్యూటర్, కర్ర సాములపై 120 మంది విద్యార్థులకు ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సులపై నైపుణ్యం కలిగిన వారిచే ప్రతిరోజు ఉచితంగా శిక్షణనిస్తూ విద్యార్థులకు చదువుతోపాటు ఇతర నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నరూ.

గాజులరామారం ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్లో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1న వివిధ కోర్సులపై ప్రతీ యేట మాదిరిగానే ఈ సంవత్సరం ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు.

# పికేట్ గార్డెన్ అభివృద్ధి పనులను పరిశీలించిన బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ ,బానుక నర్మద

**కంటోన్మెంట్ అధికారులతో పనులను పరిశీలిస్తున్నసిఈఓ మధుకర్ నాయక్. నామినేటెడ్ సభ్యురాలు బానుకా నర్మదా..**



**కంటోన్మెంట్ /సికింద్రాబాద్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు నిధులతో సికింద్రాబాద్ పికేట్ గార్డెన్ లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి , ఈ నేపథ్యం లో అభివృద్ధి పనులను కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్. నామినేటెడ్ సభ్యురాలు బానుకా నర్మదా లు సంబంధిత అధికారుల తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ క్రమంలో పనుల పురోగతిపై హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర, సానిటరీ సూపరింటెండెంట్ మహేందర్ తో చర్చించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నర్మద మాట్లాడుతూ వాకింగ్ ట్రాకింగ్, పార్కుకు వచ్చే సినియర్ సిటిజన్ లకు సౌకర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అదేవిధంగా, త్వరలో ప్రారంభించనున్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై ఆరా తీశారు .అనంతరం కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్ మాట్లాడుతూ .. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు , పూర్తి స్థాయిలో వర్షాలు ప్రారంభ కాక ముందే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు కార్యక్రమం లో సంబంధిత అధికారులు , సిబంది తదితరులు పాల్గున్నారు

# డాక్టర్ వెంకటేశ్వర్లు సేవలకు గుర్తింపు




**అబ్దుల్లాపూర్మెట్ జూన్ 13 (ప్రజా జ్యోతి)** గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ హయత్‌నగర్ లో చరిత్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా. ఎన్. వెంకటేశ్వర్లు, ఒస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ప్రాంతీయ చరిత్రల పటములు శక్తి గుర్తింపు,సంస్కృతిలో సక్రియంగా పాల్గొన్నారు.

డా. వెంకటేశ్వర్లు హైదరాబాదు రాష్ట్రంలోని సామాజిక ఉద్యమాలలో భాగ్య రెడ్డి వర్మ గారి పాత్ర అనే అంశంపై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.ఈ పత్రంలో భాగ్య రెడ్డి వర్మ దళిత సాధికారతకు సంబంధించిన పోరాటం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన అపార కృషి మరియు హైదరాబాదు రాష్ట్రంలోని సామాజిక సవాళ్లపై ఆయన పాత్ర విశదీకరించబడింది.ఈ ప్రస్తావన విశిష్ట చరిత్ర శాస్త్రవేత్తలు పరిశోధకులు మరియు విద్యావేత్తలచే ఎంతో ఆహ్లాదకరంగా స్వీకరించబడింది. డా. వెంకటేశ్వర్లుకు అసాధారణ విద్యా సేవలకు గుర్తింపుగా సర్టిఫికేట్ ఆఫ్ అప్ప్రిసియేషన్ అందజేయబడింది.

# 16వ మాన్‌సూన్ రెగట్టాలో యువ సెయిలర్లకు బహుమతులు

**అందజేసిన గురుకుల పాఠశాలల కార్యదర్శి బి.సైదులు, జాయింట్ సెక్రటరీ జి.తిరుపతి**





**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా 16వ మాన్‌సూన్ రెగట్టాలో ఐదో రోజు శుక్రవారం పోటీలు నిలిచిపోయాయి. దీంతో ప్రస్తుతం లీడర్‌బోర్డులో అగ్రస్థానంలో ఉన్న సెయిలర్లు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. 12 రేసుల సిరీస్‌లో ఇంకా నాలుగు రేసులు మిగిలున్నాయి. వాతావరణంలో మెరుగుపకపోతే ప్రస్తుత పోడియం స్థానాల్లో ఉన్నవారే విజేతలుగా నిలిచే అవకాశం ఉంది. ఇది అగ్రశ్రేణి క్రీడాకారులకు ఆనందాన్ని కలిగిస్తుండగా, వెనుకబడిన వారు నిరాశ చెందారు. వాతావరణం అనుకూలించకపోతే శనివారం సాయంత్రం 4 గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ హాజరుకానున్నారు. యువ సెయిలర్లకు ప్రోత్సాహం కాగా, నాన్-ర్యాంకింగ్ విభాగాలలో యువ సెయిలర్లకు ప్రోత్సాహంగా బహుమతి ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఆసియా క్రీడల ప్రతిభ అన్వేషణలో భాగంగా గత రెండు నెలలుగా యాచ్ క్లబ్‌లో శిక్షణ పొందుతున్న తెలంగాణలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువ సెయిలర్లకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల కార్యదర్శి బి. సైదులు, జాయింట్ సెక్రటరీ జి. తిరుపతి బహుమతులు అందజేశారు.

# పిల్లలను సర్కారు బడిలో చేర్పించండి

**ప్రైవేటు పాఠశాల చదువులకన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువులు మిన్న**

**మాజీ జెడ్పీటీసి విశాల శ్రావణ్ రెడ్డి**



కేశంపేట జూన్ 13 ( ప్రజా జ్యోతి) కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలో విద్యను బోధించే గురువుల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించే గురువులు మిన్న అని అన్నారు ఎంఈఓ చంద్రశేఖర్ జడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి ఐ సి డి ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు అదేవిధంగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి వెంకట్ రెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో కిష్టయ్య హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అనసూయమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# మూసాపేట డివిజన్ పరిధిలోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) : మూసాపేట్ డివిజన్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గత నాలుగు రోజుల నుంచి ప్రతి డివిజన్ లోని అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మూసపేట్ డివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పై పరిశీలన కొరకు ముందుగా మైసమ్మ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి చెరువు వద్ద నాలా నిర్మాణం చేసేటప్పుడు రిటర్నింగ్ వాల్ ఎత్తు పెంచి దానిమీద బ్రిడ్జి నిర్మాణం చేయాలని, అలాగే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు. ముఖ్యంగా కబీర్ నగర్ నాలా కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి దానిపై స్లాబ్ నిర్మించాలని అధికారులకు సూచించారు. బాలాజీ స్వర్ణపురి కాలనీలో పక్క కాలనీ వాళ్ల డ్రైనేజ్ ఆపడం వల్ల ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నీటి ప్రెజర్ సరిగ్గా రావడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తెలపగ కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఎట్టి పరిస్థితుల్లో నీటి సమస్య రాకూడదని లక్షల గ్యాలన్లతో ఎక్కడికక్కడ నీటి ట్యాంకులు నిర్మించుకున్నామని అయినా కూడా నీటి ఇబ్బంది తలెత్తడాన్ని సహించేది లేదని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి ప్రెజర్ పెంచాలని అధికారులకు తెలిపారు. ముఖ్యంగా వీధిలైట్లు సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్య అతి త్వరలోనే పరిష్కరిస్తామని నియోజకవర్గమంతా కూడా వీధిలైట్లు సమస్య ఉందని ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు.



అలాగే ప్రజల అందించిన సమస్యలను అక్కడ అధికారులకు ఇచ్చి వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశంలో ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా కప్ పోటీలకు ఎంపికైన ప్రవళిక విజయం తో తిరిగి రావాలి

**ప్రవళికను సత్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్...**



కంటోన్మెంట్/సికింద్రాబాద్ జూన్. 13. ( ప్రజాజ్యోతి): సీతాఫలమండీకి చెందిన సాఫ్ట్ బాల్ క్రీడాకారిణి చేపుర్వ ప్రవలిక ఆసియా కప్ పోటీలకు ఎంపికైంది బాగా రాణించి విజయం తో తిరిగిరావాలి అని ఎమ్మెల్యే పద్మ రావు అన్నారు చైనాలో జరుగనున్న ఈ పోటీలకు తెలంగాణా రాష్టం నుంచి భారత దేశం జట్టు కు ఎంపికైంది. ఈ సందర్భంగా సీతఫలమండీ లోని ఎమ్మెల్యే పద్మ రావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రవలికను ఘనంగా సత్కరించారు. గతంలో తెలంగాణా రాష్ట్రం పక్షాన 25 కు పైగా జాతీయ, అంతర్జాతీయ వేదికల పై సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొన్న ప్రవలిక వరుసగా మూడో సారి అంతర్జాతీయ స్థాయి లో ఎంపికై నట్లు పద్మారావు గౌడ్. ఈ సందర్భంగా పేర్కొంటూ, భవిషత్తులో మరింతగా రాణించి తెలంగాణా రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందం పర్యటన

**శాంతి భద్రతలపై సమీక్ష, అవగాహన**

**నారాయణఖేడ్.డి.ఎస్.పి వెంకటరెడ్డి**







కల్హే ర్. 13. జూన్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (రఫ్) బృందం పర్యటన నిర్వహించింది. ఈ పర్యటనకు ముఖ్య ఉద్దేశం బలగాలను స్థానిక పరిసర ప్రాంతాల గురించి పరిచయం కల్పించడం, స్థానిక పోలీసులతో సంయుక్తంగా శాంతిభద్రతల నిర్వహణపై అవగాహన పెంపుదల చేయడం. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందం ఆఫీసర్లను నారాయణఖేడ్ వెంకట్ రెడ్డి ఆత్మీయంగా స్వాగతించారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలు, రహదారులు, భద్రతా పరంగా ముఖ్యమైన స్థలాలు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందానికి చూపించబడ్డాయి. టరఫ్ఉ బృందం, నారాయణఖేడ్ పోలీసులతో కలసి పెట్రోలింగ్ చేశారు.ప్రజలలో భద్రతా నమ్మకాన్ని పెంచే దిశగా ఈ కార్యక్రమం ఒక విశిష్ట అడుగు.ఈ కార్యక్రమం స్థానిక ప్రజలు మరియు వ్యాపారవర్గాలలో భద్రతా భావనను మరింత బలపరిచింది.సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ స్టేషన్ సంగారెడ్డి జిల్లా తెలియజేశారు

# భార్య పిల్లలను చూడాలని వెళ్లిన వ్యక్తి అదృశ్యం



సికింద్రాబాద్/కంటోన్మెంట్ . జూన్ 13 ( ప్రజాజ్యోతి ) : అనారోగ్యం వల్ల తన సోదరి ఇంట్లో ఉంటూ భార్య పిల్లలను చూడాలని వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన ఘటన రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎసై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం వెల్డింగ్ పనులు చేసుకునే నిజామాబాద్ జిల్లా రామారెడ్డి గ్రామ నివాసి అయిన కుమార్ల గోపాల్ (57) ఆరోగ్యం సరిగ్గా లేకపోవడం వల్ల మే నెలలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చి నల్లగుట్ట కాచీబౌలీలో నివసించే తన సోదరి సల్లా నర్సుబాయి ఇంట్లో ఉంటున్నాడు. ఈ మధ్య ఊర్లో ఉండే తన భార్య పిల్లలు జ్ఞాపకం వస్తున్నారని, వాళ్లని చూసి వస్తానని తన సోదరికి చెప్పి 9వ తేదీ ఉదయం బయలు దేరాడు. 10వ తేదీన నర్సుబాయి తన సోదరుడి భార్య అయిన సుగుణకు ఫోన్ చేయగా గోపాల్ ఇంకా భార్య, పిల్లల వద్దకు రాలేదని తెలిసింది. దీనితో తనకు తెలిసిన చోట్లలో వెతికి ఎక్కడా గోపాల్ ఆచూకి దొరకకపోయేసరికి అతడిని వెతికి పెట్టాలని రాంగోపాల్ పేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టారు.

# నిబంధనలకు విరుద్ధంగా "ప్రైవేట్ దందా"

### బుక్స్, బ్యాగులు,యూనిఫాంల అక్రమ విక్రయాలను అరికట్టండి

### చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన పిడిఎస్యు నాయకులు




**చేవెళ్ల జూన్ 13(ప్రజా జ్యోతి):** విద్యా సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా ప్రైవేట్ విద్యా సంస్థలు తమ దందాను ప్రారంభించాయి.చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల బుక్స్, బ్యాగులు యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారాని అరికట్టాలని దానితో పాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ , లేకుండా సెటార్స్ లో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు ,పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్ యు ) తరపున మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే.రాజేష్ మాట్లాడుతూ... పాఠశాలకు కూత వేటు దూరంలో సెటర్స్ ను తీసుకొని పుస్తకాల విక్రయం జరుగుతుందని మండిపడ్డారు.చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నరని తెలియ జేయడం జరిగింది. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిబంధన పాటించకుండా పుస్తకాల ప్రవేట్ దందా చేపడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సబ్సిడీపై రైతులకు జీలుగు, జనుము విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి రవినాథ్

**యాచారం, జూన్ 13 (ప్రజాజ్యోతి):** 50 శాతంసబ్సిడీతో పంపిణీ చేయనున్న జీలుగ. జనుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ శుక్రవారం వెల్లడించారు. పచ్చి రొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సహకార సంఘంలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. వానాకాలం సీజన్ కు సంబంధించి ప్రతి 2.5 ఎకరాలకు జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తా ధర రూ.4,275 ఉండగా సబ్సిడీతో రూ. 2175.50 కు, జనుము 40 కేజీల బ్యాగ్ ధర రూ. 5,020 ఉండగా సబ్సిడీతో రూ. 2,510 ధరలకు విత్తనాలు లభించనున్నట్లు చెప్పారు. జీలుగ, జనుము విత్తనాలతో పాటు వరి, కందులు విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. జీలుగు, జనుము విత్తనాలు సకాలంలో పొందాలని రైతులకు సూచించారు.

# సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు

### వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ప్రమీల

### చేవెళ్ల పామెన గ్రామాలలో సాగిన రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం





**చేవెళ్ల జూన్ 13(ప్రజా జ్యోతి):** సేంద్రీయ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్స్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సమన్వయంతో రైతు ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని చేవెళ్ల మున్సిపల్ పరిధిలో చేవెళ్ల, పామెన గ్రామాలలో నిర్వహించారు. పామెన గ్రామంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమ్య మాట్లాడుతూ... యూరియా వాడకం తగ్గించడం మరియు పంట మార్పిడి వల్ల నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు. డాక్టర్ కవిత కిరణ్ మాట్లాడుతూ.. చెట్లను పెంచడం వలన పర్యవరణాన్ని ఎలా కాపాడుకోవచ్చు రైతులకు వివరించారు. చేవెళ్ల గ్రామంలో సీనియర్ శాస్త్రవేత్త ప్రమీల మాట్లాడుతూ... సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. యూరియా వినియోగం తగ్గించడం రసాయనాలను అవసరాన్ని బట్టి వాడడంతో పాటు పుట్టగొడుగుల పెంపకం గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ స్నేహలత పోషక ఆహార ప్రాముఖ్యత గురించి తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఆయిల్ ఫామ్ సాగు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాల కోటేశ్వర్, కె రాజేష్, అపూర్వ, కౌసల్య గిరిబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా పి. ప్రావీణ్య బాధ్యతలు స్వీకరణ.





**సంగారెడ్డి , జూన్ 13 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి ఐ బి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి. ప్రావీణ్య, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా, అదనపు కమిషనర్గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన పూటాన్ దొడ్డిలో గుప్త నిధుల కలకలం



### గుప్త నిధుల కోసం నలుగురు వ్యక్తులు

### జెసిపి తో వెలుకి తీసి మళ్లీ పూడిచారు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 13:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పూటాన్ దొడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామానికి అనుకోని చెరువు కలదు ఆచెరువు నిర్మాణం. పూర్వం 1920–1940 సంవత్సరాల మధ్యకాలం లో గద్వాల కోట సంస్థనా అయినా నల్లసోమనాద్రి అదిలక్ష్మి దేవమ్మలు ఈప్రాంతంలో పరిపాలన చేసిన ఆరో జులలో ఆగ్రామ ప్రజల జీవిత భవిష్యత్తు కోసం రైతులు మంచి పంటలు పండించే విదంగా.వర్షం నీళ్లు వృధా కాకుండా చెరువును నిర్మించడం జరిగింది,ఆచెరువు నిర్మాణ సమయంలో ఆనాటి శిల్పిఅక్షరాలతో ఒక శిలాపై చెక్కి అశిలా రాతిని చెరువు కట్టపై శివాలయం సమీపంలో పాతిపెట్టడం జరిగింది,అ శిలారాతి అడుగుభాగంలో రాజుల కాలం నాటి బంగారు. వెండి.పంచలోహములకు సంబందించిన నాణెముల లంకేబిందెలు పెట్టింటరు అనే ఆలోచనతో గ్రామమునకు సంబందించిన నలుగురు వ్యక్తులు మారెడ్డి పరంధమారెడ్డి చిన్న కుమారుడు నాగేష్ రెడ్డి,గొల్ల చిన్నయ్య కుమారుడు అబ్బాస్, గొల్ల మల్లెపూల పుల్లన్న. ఈరన్న గౌడ్ తోపాటు మరికొందరు మంత్రికులు అలాగే కోదండపూర్ కు సంబందించిన కురువ లక్ష్మన్న జెసిబి వాహన యజమాని కలసి వారం రోజుల క్రితం శిలా రాతిని తీసి అశిలా రాతి అడుగుభాగం క్రింద ఒక 15 ఫిట్ల లోతు వరకు త్రవ్వి అక్కడ ఉన్న బంగారు అండాలు బయటకు తియ్యటం జరిగింది అని ఊరిలో అనోటా,ఈనోటా గ్రామ ప్రజలు అనడంతో విషయం గ్రామమంతా బయటకు రావడంతో గ్రామ ప్రజలు.

గ్రామ పంచాయతీ సెక్రటరీ కి తెలపడంతో సెక్రెటరీ వెంకటేశ్వర్లు కోదండపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.కే, ఎస్ ఐ,మురళి పిర్యాదు తీసుకొని పూర్తి వివరాలు సేకరించడం కోసం దర్యాప్తుచేపట్టారు.గుప్తనిధులు తీసిన వ్యక్తులను కొందరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు

మిగతా వారికోసం గాలింపు చర్యలు చెప్పట్టారు.విచారణలో వాస్తవ ఆవాస్తవాలు బయటకు వస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనబడుతుంది అని ఎస్ ఐ,తెలిపారు.

## ఘనంగా మామ్ ఐవిఎఫ్ పరిశోధన కేంద్రం 6వ వార్షికోత్సవం



**హైదరాబాద్, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** మామ్ ఐవిఎఫ్, పరిశోధన కేంద్రం స్థాపించి 6 ఏళ్లు పూర్తి చేసుకున్న సంధర్భంగా మెహదిపట్నం హాస్పిటల్ లో 6వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పూర్ణిమ దుర్గ మాట్లాడుతూ గత 6 ఏళ్లుగా సంతాన లేమితో బాధపడుతున్న దంపతులకు తమ చికిత్స ద్వారా తల్లితండ్రుల కలను సాకారం చెయ్యడం ఎంతో సంతోషంగా ఉందని లెలిపారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఇవిఎఫ్ చికిత్సను సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో ఉండాలన్న ఉద్దిశ్యంతో 2014లో ఈ సంస్థనం స్థాపించడం జరిగిందన్నారు. గత 6 ఏళ్లుగా ప్రతి యేటా ప్రజలకు ఆరోగ్యం మీద అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం 'ఆరోగ్యమే మాహాభాగ్యం' అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో సీఈఓ డాక్టర్ హరికాంత్ చారి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్, పూర్ణిమా దుర్గా, డాక్టర్ స్వప్న రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ కోసం "వన్డే వన్ వార్డ్" కార్యక్రమం



**కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాలతో శుక్రవారం కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజస్టు కె. వెంకటేశ్వర్లు, ఏఈ తేజశ్రీ, సూపర్వైజర్లు డి. నరసింహులు, సిహెచ్. నరేష్ స్వామి,"వన్డే వన్ డివిజన్" కార్యక్రమంలో భాగంగా "సర్కిల్ కూకట్ పల్లి లో ఉన్నటువంటి మూడు ఎంటమాలాజీ ఏ ఎల్ ఓ యూనిట్ల సిబ్బందితో" కలిసి శుక్రవారం కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట ఇంటింటికి వెళ్లి దోమల నివారణ కోసం పనిచేసే ఏ ఎల్ ఓ బృందాలను తనిఖీ చేశారు. జలవాయు విహార కాలనీ లోని దోమలు ఎక్కడ పెరుగుతాయి, దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల గురించి ఇంటి యజమానులకు వివరించారు. అదేవిధంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలో పలు కాలనీలోని ప్రతి ఇంటింటికి యాంటీ లార్వా ఆపరేషన్ చర్యలు చేపట్టడం జరుగుతున్నది, ప్రతి ఒక్కరు కూడా మన ఇంటి పరిసరాలలో మన ఇంటి లోపట గాని మన ఇంటి బయట గాని ఎక్కువ రోజులు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వారానికి ఒకసారి తనిఖీ చేసుకోవాలి, నీటి నిల్వలు ఉన్న పాత్రలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచవలని, వారం రోజుల కంటే ఎక్కువ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టే ఆస్కారము ఉన్నది కాబట్టి వారానికి ఒకసారి తనిఖీ చేసుకొని మరల నీటిని నింపుకోవాలని తెలియజేశారు. దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ ఫీవర్, మలేరియా, చికెన్ గునియా, బోధకాలు, మెదడు వ్యాపు, మొదలగు వ్యాధులు వస్తాయని, కాబట్టి మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మన కాలనీలకు వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జలవాయు విహార్ కాలనీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి తరలింపుపై పేటలో బిజెపి దీక్ష

**ప్రజలకు ఏ సమస్య వచ్చినా బిజెపి అండగా ఉంటుంది**

**బిజెపి రాష్ట్ర నాయకులు నామాజీ**

**నాలుగు రోజుల్లో ఆస్పత్రి ఏర్పాటు చేయకపోతే ఉద్యమం తప్పదు**







**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్13:** ప్రజలకు ఏ సమస్య వచ్చినా బిజెపి పార్టీ అండగా ఉంటుందని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో పెట్టలేని ప్రభుత్వం గద్దెదిగాలన్నారు. పేట ఏరియా ఆసుపత్రిని తరలిస్తూ ప్రత్యామ్నాయ ఆసుపత్రి ఏర్పాటు చేయకపోవడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి చౌరస్తా వద్ద 24 గంటల నిరాహార దీక్ష బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అధ్యక్షతన కొనసాగింది. ఇట్టి కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి ప్రారంభించారు. దీక్షను ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు నాకు రావు నామాజీ, రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ బిజెపి పార్టీ రాజకీయ పార్టీయని ప్రజలను అన్యాయం జరిగితే ప్రభుత్వం మెడలు వంచి సమస్య పరిష్కారం కోసం పోరాడి పార్టీ బిజెపి అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశ రక్షణతో పాటు ప్రజలకు ఏ సమస్య వచ్చిన అండగా పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే పని తీరు బాగు లేని కారణంగా అగ్రికల్చర్ పాలిటెక్నికల్ కాలేజ్, సైనిక్ స్కూల్ ఎందుకు కాలేదన్నారు. 60 వేల జనాభా ఉన్న నారాయణపేట ఎమ్మెల్యేకు ఎందుకు కనిపించడం లేదన్నారు. ఏరియా ఆసుపత్రిని అప్పట్లో పర్ణిక రెడ్డి కనిస్ట్రక్షన్ పేరిట శివకుమార్ రెడ్డి కట్టారన్నారు. 25 సంవత్సరాలు కాకముందే శిథిలావస్థకు చేరడం నాసిరకమైన పనులు చేయడమే కారణమన్నారు. ఈ భవనంపై విచారణ చేపట్టాలన్నారు. మెడికల్ కళాశాలకు వెళ్ళిన రోగులు కళాశాల నుండి పేటకు పేట నుండి కళాశాలకు తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏరియా ఆసుపత్రి తరలింపులో పెద్ద కుంభకోణం జరుగుతుందని విచారణ జరపాలన్నారు. ఉద్యమం చేయంది సమస్యలను ఎందుకు స్పందించడం లేదన్నారు. 69 జీవో అమలు, నారాయణపేట జిల్లా ఏర్పాటు, రోడ్లు, డాక్టర్లు సమస్య, ఉద్యమాలతోనే పరిష్కరించుకున్న ఘనత బిజెపి పార్టీకే దక్కిందన్నారు. మోడీ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. శాంతియుతంగా ఉద్యమం చేస్తున్నామని నిర్లక్ష్యం చేసే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. బిజెపి అంటే బీద జనుల పార్టీ అన్నారు. రాజకీయాలు వచ్చేటప్పుడు వస్తుంటాయి. గెలుపోటములు సహజమన్నారు. ప్రతిదీ రాజకీయ కోణంలో ఆలోచించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజలకు వైద్యం అందకుండా చేసిందన్నారు. జిల్లా ఆస్పత్రిని తరలించడాన్నీ తప్పు పట్టడం లేదని ఇందులో ఎలాంటి రాజకీయం లేదని అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రిని తరలించినప్పుడు దాదాపు 60 వేల జనాభా ఉన్న జిల్లా కేంద్రంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు ఎందుకు చేయలేదనీ ప్రశ్నించారు. దాంతో పట్టణ ప్రజలు వైద్యానికి దూరమయ్యారనీ అందరూ ప్రైవేట్ ఆస్పత్రులకు వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి విషయంలో బిజెపి ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి ఆస్పత్రిని తరలించి అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. సి ఎం.సొంత జిల్లాలో ఆస్పత్రి లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బస్తీ దవాఖానలు,పల్లె దవాఖానలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికి వైద్యం తీసుకు వస్తుంటే జిల్లా కేంద్రంలోనే ఈ ప్రజా ప్రభుత్వ పాలన వైద్యం లేకుండా చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి సి ఎం వచ్చిన కనీసం కిలో మీటర్ రోడ్డు వేయక పోవడం సిగ్గుచేటు అన్నారు. అలాంటి కాలేజీలో జిల్లా ఆస్పత్రి ఏర్పాటు చేసి ప్రజలకు ఏలాంటి వైద్యం అందించాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. పట్టణంలో ఆస్పత్రి ఉన్నపుడు రోజుకు 100 వరకు కాన్పులు నెలలో 400 వరకు ఆపరేషన్లు అయ్యేవి అన్నారు. నేడు 5 కాన్పులు జరగడం లేదని అన్నారు. ఓ పి రోగులు ఇక్కడ 5,6 వందల మంది ఉంటే అక్కడ వంద మందికి దాటడం లేదన్నారు. రోడ్డు సౌకర్యం లేక విద్యుత్ దీపాలు లేక రోగులు అవస్థలు పడి వైద్యం కోసం వెళ్లాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు దారి మళ్లిస్తున్నారనీ దీని కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు అన్నారు. నాలుగు రోజుల్లో జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రినీ ఏర్పాటు చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య చికిస్తలకు,గర్భిణీలకు స్కానింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని, చిన్న పిల్లలకు వైద్యం కల్పించాలని, జిల్లా ఆస్పత్రికి 24 గంటలు అంబులెన్స్ సౌకర్యం ఉండాలనీ, జిల్లా కేంద్రంలో వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులతో పాటు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

**తహసిల్దార్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి అందజేత**



**యాచారం, జూన్ 13 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ భూములను కాపాడి, భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని, అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం మున్సిపల్ కార్యదర్శి డి. కిషన్ అన్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన భూ భారతి సదస్సులో ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డికి మెమోరాండం ఇచ్చారు. కిషన్ మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ రెవెన్యూ భూములను, చెరువులు కుంటలు కాల్వలను కాపాడడంలో రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. తుర్కయంజాల్ రెవిన్యూ సర్వేనెంబర్ 52, 212, 279, 323, 399, 631, 637 తదితర ప్రభుత్వ రెవెన్యూ భూముల్లో రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమంది నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కుమ్మక్కై తప్పుడు కాగితాలను సృష్టించి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి యదేచ్ఛగా వ్యాపారం చేసుకుంటున్నారని అన్నారు. మన్నెగూడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 7, 8 , 9 ,10 లలో 3.5 ఎకరాల గంగరాయన్ చెరువు శిఖం భూముల్లో ఎన్ఓసి తెచ్చుకున్నామని చెబుతూ కొంతమంది రియల్ వ్యాపారస్తులు చెరువును వెంచర్ చేసి ప్లాట్లు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్లుగా ఉంటూ ఇంటి స్థలాల కోసం అనేక సార్లు ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ మీ సేవా కేంద్రాల్లో అర్జీలు పెట్టుకున్న అర్హులైన నిరుపేదలందరికీ 60 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడకపోతే నిరుపేదలందరినీ సమీకరించి ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

# బషీరాబాద్ మండలంను 300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం

**నేను మాటలు చెప్పే మనిషిని కాదు పని చేసి చూపిస్తా**

**హనుమంతుని గుడి లేనిది ఊరు ఉండదు ఇందిరమ్మ గూడెం లేనిది ఊరే ఉండదు**

**తాండూరు నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేద ఎవరూ ఉండొద్దు అనేదే నా లక్ష్యం**

**ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**





**బషీరాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల పరిధిలోని గుర్రాల అనంతమ్మ గార్డెన్స్ లో బషీరాబాద్ మండలానికి సంబంధించిన 461 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేసిన తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషనర్ మెంబర్ ఎం రమేష్ మహారాజ్ ,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఏం రమేష్ మహారాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇయ్యలేకపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు మాట ప్రకారంగా బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్లు ఇవ్వడం జరుగు తుందని అన్నారు. ఏ అధికారికి, రాజకీయ నాయకులకు గానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దని ఎవరన్నా అడిగితే మా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో 300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని నేను మాటలు చెప్పే మనిషిని కాదు పనిచేసే చూపిస్తానని హనుమంతుని గుడి లేనిది ఊరు ఉండదు, ఇందిరమ్మ గూడెం లేనిది ఊరే ఉండదని ఎమ్మెల్యే అన్నారు. పేదోడి సొంతింటి కళ నిజం చేసుకోవడంలో నేను భాగస్వామ్యుడిని అవ్వడం సంతోషంగా ఉంది.బషీరాబాద్ మండలం వెనకబడ్డది, కాబట్టి మండలానికి ఎక్కువ ఇండ్లు మంజూరు చేస్తా ఇళ్లు రానివారు బాధపడొద్దు, వచ్చే లిస్ట్ లో అందరికి ఇస్తాం ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ,ఇందిరమ్మ ఇళ్ల కోసం నయాపైసా ఎవ్వరికి ఇవ్వొద్దు.ఇళ్లు నిర్మించిన వారికి నాలుగు విడతల్లో రూ.5 లక్షలు అందిస్తాం.మొదటి బిల్లు – బిస్మెంట్ నిర్మించిన తర్వాత 1 లక్ష, రెండవ బిల్లు – గోడలు కట్టిన తర్వాత 1 లక్ష, మూడవ బిల్లు – స్లాబ్ వేసిన తర్వాత 2 లక్షలు, నాల్గవ బిల్లు – ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష అందిస్తారు.మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది.లబ్ధిదారుల (మహిళల) దగ్గరకే వచ్చి మంజూరు పత్రాలను అందిస్తున్నాం.సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం రాష్ట్రంలో పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తున్నాం.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు,బషీరాబాద్ లో ప్రజలు ప్రజారోగ్యం బాగుండాలని 30 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించాను. జూనియర్ కాలేజీకి మౌలిక సదుపాయాలుకల్పించాం, తరగతులు ప్రారంభంఅయ్యాయి.త్వరలోమహిళలకు 2500 రూపాయలు ఇస్తామని ఎమ్మెల్యే అన్నారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్ ,హౌసింగ్ ఏఈ, డిఈ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ మహారాజ్ ,వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ సెల్ ఉపాధ్యక్షులు శంకరప్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్, మండల్ మాజీ యూత్ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శాంతి గోపాల్, మాజీ సర్పంచులు సునీత విష్ణువర్ధన్ రెడ్డి, మాణిక్ రెడ్డి నర్సిరెడ్డి వెంకట్ రెడ్డి, నర్సిరెడ్డి,శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, రాము నాయక్ ,వాల్మీకి నరేష్, అనుప్, సత్యం సార్, మాణిక్ రావు, మోహన్, పవన్ టాకూర్, సాయిల్ గౌడ్, నరేష్ చౌహన్, దన్ సింగ్, వడ్డే సాబన్న, సెక్రెటరీ జయకర్, ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామ సెక్రెటరీ బషీరాబాద్ ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, గ్రామ నాయకులు, తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు గౌరవం కల్పిస్తుంది

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం గుర్తిస్తుందని వారికి తగిన విధంగా గౌరవిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి 35 మందితో ఇందిరమ్మ కమిటీలను రమేష్ ఆధ్వర్యంలో ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు. త్వరలో డివిజన్ నియోజకవర్గం జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు బండి రమేష్ తెలిపారు. ఈ కమిటీల్లో సీనియార్టీకి సిన్సియార్టీకి ప్రాధాన్యమిచ్చి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని ఎవరు నిరుత్సాప పడవద్దన్నారు. అనంతరం గురువారం జరిగిన విమాన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. మూడు నెలల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి కోలుకున్న పార్టీ కార్యకర్త బాబ్జికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ లక్ష 75 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గుడి నిర్మాణానికి భారీ విరాళం

**30 లక్షల చెక్కు అందజేసిన చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి**



**చేవెళ్ల జూన్ 13(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న గుడి నిర్మాణానికి చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి లు 30 లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. గుడి నిర్మాణ పనుల కోసం ప్రారంభంలో కొంత డబ్బు నగదు రూపంలో చెల్లించారు. మిగతా డబ్బును శుక్రవారం చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మల్లన్న స్వామి గుడి నిర్మాణంలో అందరి భాగస్వామ్యం ఉండాలన్నారు. ఆలయాలు ఆధ్యాత్మికతకు ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవర్చుకోవాలన్నారు. మల్లన్న గుడి నిర్మాణంలో తాము భాగస్వామ్యం కావడం పూర్వజన్మ సుకృతం అన్నారు. మల్లన్న గుడి నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. మల్లన్న స్వామి ఆశీస్సులు దాతల కుటుంబాలపై ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గుండాల రాములు, గుత్తి మల్లేష్, టేకులపల్లి మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్**





**కొల్చారం (ప్రజాజ్యోతి )జూన్ 13** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ శుక్రవారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో లబ్ధిదారులు కమ్మరి జ్యోతి అశోక్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను పథకాన్ని నిరుపేదలకి ఇల్లు ఉండాలనే లక్ష్యంతోనే ఆ పథకాన్ని ప్రవేశపెట్టి బీసీలకు 5 లక్షలు, ఎస్సీ ఎస్టీలకు 6 లక్షలు లబ్ధిదారులకు మంజూరు చేస్తుందన్నారు. మండల వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా కిష్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకి భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గత ప్రభుత్వం పదేళ్ల కాలయాపన చేసి డబుల్ బెడ్ రూమ్ అని రెండుసార్లు అధికారంలోకి వచ్చి దిగిపోయే వరకు కూడా ఏ ఒక్క నిరుపేదకు ఇల్లు మంజూరు చేసిన పాపాన పోలేరని ఆరోపించారు.ఇచ్చిన హామీని మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందరు సద్వినియం చేసుకొవలన్నారు. మంజూరైన ఇళ్లతో పాటు మండలానికి లబ్ధిదారులు ఎక్కువ ఉన్నందున మరో 300 ఇండ్లు మంజూరుకు కృషి చేస్తానని ఇంచార్జి రాజిరెడ్డి హామీ ఇచ్చి నట్టు తెలిపారు.

మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల ప్రభంజనం తో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి కొల్చారాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డగా మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోళ్ల సత్యం,కమ్మరి జ్యోతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి భాస్కర్ నవీన్ హౌసింగ్ ఏఈ సుష్మ ,పంచాయతీ కార్యదర్శి మమత, తదితరులు ఉన్నారు.

# ఘనంగా మహేష్ పుట్టిన రోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన సహా పాత్రికేయులు



కూకట్ పల్లి, జూన్ 13 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మనం విలేఖరి మహేష్ పుట్టిన రోజు సందర్భంగా కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని మీడియా ఆఫీస్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, సేవా తత్పరులు దాసరి రాహుల్ ప్రదీప్, కూకట్ పల్లి విలేకరులు ఇప్ప రాకేష్, బుల్లెట్ రవి, రవీందర్, అర్జున్, మారుతి సాగర్, అనిల్ యాదవ్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి, పూల మొక్కలను అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

# నాన్న మందలించాడని ఇల్లు వదిలి వెళ్లిన కొడుకు

### మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు



చేవెళ్ల జూన్ 13(ప్రజా జ్యోతి): నాన్న మందలించాడని ఇల్లు వదిలి కొడుకు వెళ్లిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధిలోని చన్వెల్లి గ్రామానికి చెందిన వీరనోళ్ళ జంగయ్య వైస్ 52 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం తన కుమారుడు వీరనోళ్ళ మాణిక్యం వయసు 22 సంవత్సరాలు. ఆరవ తేదీన ఉదయం ఫిర్యాదు దారు తన భార్య నీలమ్మతో కలిసి వ్యవసాయ పనులలో ఉన్న సమయంలో నీలమ్మ కుమారుడైన మాణిక్యాన్ని బైక్ రిపేర్ చేయించకపోవడం పెట్రోల్ కూడా నింపించకపోవడం విషయంలో తన తండ్రి మందలించాడని తెలిపారు. మధ్యాహ్నం మాణిక్యం భోజనం అనంతరం తిరిగి వస్తాడని అనుకున్న తిరిగి రాలేదు. తండ్రి కుమారునికి ఫోన్ చేయగా అతను కాల్స్ కు స్పందించలేదని అతని ఇంట్లో ఉంటాడని భావించి సాయంత్రం ఏడు గంటల సమయంలో వారు ఇంటికి తిరిగివచ్చారు. అయితే మాణిక్యం ఇంట్లో లేకపోవడంతో పొరుగింటి వ్యక్తి ప్రవీణ్ ను అడిగితే మాణిక్యం తన సామాను సర్దుకొని హైదరాబాద్కు వెళ్ళినట్టు అతను తెలిపారని తెలిపారు. 6 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు అనేకసార్లు ఫోన్ చేసినా మాణిక్యం స్పందించలేదు. ఇంటికి కూడా రాకపోవడంతో జంగయ్య ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్య వ్యవస్థ బలోపేతం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య....

### ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి...

పెద్ద శంకరంపేట్ జూన్ 13 ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని





తెలిపారు. శుక్రవారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో నూతన విద్య సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫామ్ లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉద్దేశంతోనే మధ్యాహ్న భోజనంలో మంచి ఆహారాన్ని అందిస్తున్నామని అలాగే, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ వంటి తరగతులను కూడా ఈ సంవత్సరం నుంచే ప్రారంభం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నూతన విద్యా సంవత్సరంలో

[redacted]



పాఠశాలలు పున్న ప్రారంభం కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను అందించడం గొప్ప విషయం అనిముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యాను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి వెంకటేశం.. నాయకులు సురేందర్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్.. రాయిని మధుసూదన్.. సుభాష్ గౌడ్.. ఆర్యన్ సంతోష్ కుమార్. సంగమేశ్వర్ సెట్. దేవేందర్.. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శరవేగం

### ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన

### ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

### మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా.ఎ.చంద్రశేఖర్



జహీరాబాద్, జూన్ 13( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలో శాంతినగర్ మరియు డ్రైవర్ కాలనీ లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మరియు మాజీ మంత్రి డా.చంద్రశేఖర్



మాట్లాడుతూ... అరుహులైన ఇల్లు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి 5 ఐదు లక్షల రూపాయలు ఇవ్వనుంది. ఈ పథకం పేద ప్రజలకు నీడగా నిలవనుంది అని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి గారు, మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ గారు, పట్టణ అధ్యక్షులు కందేం. నర్సింలు, ఏయంసి. డైరెక్టర్ జఫ్ఫార్, మాజీ ఎంపీటీసీ అశోక్, కాంగ్రెస్ నాయకులు మంకల్ శుభాష్, శుక్లవర్ధన్ రెడ్డి, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

# టి యు సి ఐ జిల్లా మొదటి మహాసభను జయప్రదం చేయండి..




దేవరకద్ర జూన్ 13 ప్రజా జ్యోతి మండల కేంద్రంలో ఈనెల 15న మార్కెట్ యార్డ్ లో జరిగే టి యు సి ఐ మహాసభను జయప్రదం చేయాలని సాంబశివుడు సిహెచ్ రామచందర్ శుక్రవారం సమావేశంలో కోరారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ టి యు సి ఐ రాష్ట్ర సహకార దర్శి సి వెంకటేశు పాల్గొని ప్రసంగిస్తారు. ప్రధానంగా ఈ దేశంలో 47 కోట్ల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారు. వీరికి కూట గడవని స్థితిలో కనీస వేదం చట్టాల్ని అమలు చేయడం లేదు ప్రధానంగా ఈరోజు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26వేల వేతనం ఉంటే గాని జీవించే పరిస్థితులు ఉన్నాయి కావున కేంద్ర ప్రభుత్వం ఈ కనీస వేతన చట్టాలను అమలు చేయకుండా ఉన్న 44 కార్మిక లేబర్ చట్టాలను పూర్తిగా రద్దు చేసి కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగింది దీనివల్ల పనిగంటలు పెరగడం 73 శాఖలకు సంబంధించిన వేతనాలు పెంచకపోవడం ఈఎస్ఐ పిఫ్ సక్రమంగా అమలు చేయకుండా భద్రత కల్పించకుండా సోషల్ సెక్యూరిటీ అమలు చేయకుండా సంఘాల నిర్మాణాన్ని రద్దు చేస్తూ వచ్చిన ఈ కోడ్లకు వ్యతిరేకంగా ఈ యొక్క మహాసభను జరుపుకోవడం ఉన్నది కావున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇల్లు





**యాలాల్ జూన్ 13 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రక్రియ అంతం కాదని ఆరంభం మాత్రమేనని, అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాలాల మండల కేంద్రంలో పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డితో కలసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి గురవుతు న్నానన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుం దన్నారు. యాలాల మండలానికి 408 ఇండ్లు మొదటి విడతగా మంజూరయ్యాయి అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే భవనాల మీద, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పారదర్శకంగా, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించడానికి పూర్తి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాజకీయాలకతీతంగా మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి సీనియర్ నాయకుడు రాజేందర్ రెడ్డి మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్ బాబా డైరెక్టర్ మొగల్ అప్ప హనుమంతు ముదిరాజ్ హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మహిపాల్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి వాకిట శ్రీహరిని కలిసిన గ్రంథాలయ చైర్మన్



**చేవెళ్ల జూన్ 13(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మంత్రి డాక్టర్ వాకిట శ్రీహరిని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి మినిస్టర్ కోటర్స్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎంపీఓ వినతిపత్రం



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్13:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామ నివాసి బాబమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు ఎంపీ ఓ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు అంజిలయ్య గౌడ్,మండల కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని కోరారు.అనంతరం ఎంపీఓ రామన్న కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు.కార్యక్రమం లో సాయిలు,సీపీఎం నాయకులు బింపూర్ హన్మంతు,సదానందం,హన్మంతు,పాల్గొన్నారు.

# చాపల వేటకు వెళ్లి చెరువులో జారిపడి బాలుడు మృతి



**అల్లాదుర్గం జూన్ 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. సరదాగా తన మిత్రులతో కలిసి చాపల వేటకు వెళ్లి చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి ఈత రాక బాలుడు మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కుటుంబీకుల కథనం ప్రకారం అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన గణపురం సాయిలు తన కుటుంబ సభ్యులతో బ్రతుకు దిరువు కోసం హైదరాబాదులోని జగద్గిరిగుట్టలో జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం తన స్వగ్రామానికి భార్య ఇద్దరు కొడుకులతో స్వగ్రామానికి రాగ , చిన్న కుమారుడు సతీష్ రావు ( 14) సంవత్సరాలు తన మిత్రులతో కలిసి సరదాగా చేపలు పట్టడానికి వెళ్లినట్టు.. ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడడంతో ఈత రాక మృతి చెందినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, పోస్టుమార్టం నిమిత్తం మృతున్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు వరం

**అల్లాదుర్గం జూన్ 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. సొంత గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం.. వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు సుభాష్ రావు లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బహిరన్ దిబ్బ, సీతానగర్, ముప్పారం గ్రామాలలో ఇందిరమ్మండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని, స్థానిక మాజీ ఎమ్మెల్యే తన సొంత గ్రామంలో కూడా నిరుపేదలకు ఇండ్లు.. ఇప్పించలేదని వారు దుయ్యబట్టారు. రాష్ట్ర



ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఆందోల్ నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని వారు తెలిపారు. మండలానికి 400 ఇండ్లు మొదటి విడుతలో మంజూరు కావడం జరిగిందని, ఇండ్లు లేని ప్రతి పేదవాడికి.. సొంతింటి కల . తీర్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ కౌశిక్, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ గుప్తా, బేతయ్య, జైపాల్. విట్టల్ రెడ్డి ,యాదగిరి, నాగయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ స్థాపనకు దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల జూన్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ జోగులాంబ గద్వాల మహిళా,శిశు,దివ్యాంగుల మరియు ఈ వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిదిలో మత్తు పదార్థాల వ్యసన నివారణ కేంద్రము ఏర్పాటు చేయుటకు అర్హులైన స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు. పునరావాసము,చికిత్స,సమావేశ మొదలైన వసతులు కలిగివున్న 333 గజాల సొంత లేదా ఉచిత భవనము కలిగి ఉండాలి.ఆసక్తి కలిగిన సంస్థలు ఈ - అనుదాన్ పోర్టల్ నందు ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల న్నారు.కేంద్ర నిర్వహణకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా నిధులు మంజూరు చేయబడునని తెలిపారు.


# కొట్లాడితే ఒక్కరే గెలుస్తారు రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు

**లోక్ అదాలత్ లో రాజీ ద్వారా కేసుల పరిష్కారం**

**నేడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ**

**జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి పాపిరెడ్డి**



మహబూబ్ నగర్ జూన్ 13 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) ఇరువురు వివిధ కేసుల్లో ఇరుక్కొని కొట్లాడుకుంటే ఒక్కరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారని ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి పాపిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు ఈనెల 14న శనివారం నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యే కేసులకు పైకోర్టులో అపీల్ ఉండదని పేర్కొన్నారు. పరిష్కరించుకోదగిన కేసులను లోక్ అదాలత్ లో పాల్గొని రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన కక్షిదారులు లోక్ అదాలత్ లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుండుమాల్ మండలంలో ఇంటిగ్రేటెడ్ మండల కంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్



గుండుమాల్ :ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్13: గుండుమాల్ మండలం కేంద్రం లో నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ మండల కంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.కోస్గి మండలం లో శుక్రవారం సుడిగాలి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గుండు మాల్ మండల కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని బేస్ మెంట్ లెవెల్ పరిశీలించారు. అలాగేబోగారం గ్రామ పంచాయతీ లో పాఠశాలలో పనులను పర్యవేక్షించడం జరిగింది. బొగారం నుండి అంలికుంట్ల రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు.

## ద్విచక్ర వాహనన్ని ఢీకొట్టిన కారు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్13: ఉమ్మడి మద్దూరు మండలం పరిధిలోని భూనీడ్ గ్రామ శివారులో ద్విచక్ర వాహనం ఢీకొట్టిన కారు.రహదారిపై ప్రయాణిస్తున్న వారి వివరాల ప్రకారం గోకుల్ నగర్ గ్రామానికి చెందిన పి.రాజప్ప(56) మరియు మరో యువకుడు గ్యాస్ సిలిండర్ కోసం ద్విచక్ర వాహనం పై కొత్తపల్లి మండల కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఓ కాంట్రాక్టర్ కి చెందిన కారు అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం జరిగిందని తెలిపారు.పి.రాజప్పకు మరియు యువకునికి తీవ్ర గాయాలు కావడంతో హుటా హుటిన ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు సమాచారం.

# బెల్కటూర్ నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



**ఎస్సీ ఎస్టీ కేసును నీరుగార్చి,అగ్రకుల పెత్తందారులకు కొమ్ము కాస్తున్న దళిత కుటుంబాలకు అన్యాయం చేస్తున్న తాండూర్ డీఎస్పి పై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని**

**సిఐటియు ఎం హెచ్ పి ఎస్ కేవీపీఎస్ దళిత ప్రజా సంఘాల డిమాండ్**

బషీరాబాద్ జూన్ 13 ప్రజా జ్యోతి బెల్కటూర్ నిందితులను అరెస్ట్ చేయాలని,అక్రమ అరెస్టులకు నిరసనగా బషీరాబాద్ మండల కేంద్రం శుక్రవారం రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈసందర్భంగాసీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే,శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం కొత్తూరు చంద్రయ్య, తెలంగాణ రాష్ట్ర ఎం హెచ్ పి ఎస్ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ వాహబ్ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వై సురేష్ మాట్లాడుతూ బెల్కటూర్ నిందితులని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత గ్రామం బెల్కటూరు దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం,దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులాస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని హెచ్చరించారు.తాండూర్ డీఎస్పి కి పశువుల తల పైన ఉన్న ప్రేమ దళితులపై లేకపోవడం దుర్మార్గమని అగ్రకుల పెతిందారులతో కుమ్మక్కై దళితుల కుటుంబాలకు అన్యాయం చేస్తున్న డిఎస్పిని వెంటనే సస్పెండ్ చేయాలనిడిమాండ్ చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసొంత జిల్లాలోనే,కుల వివక్ష అంటరానితనం,దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని ఇప్పటికైనా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేసి నిందితులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.తాండూర్ మండలం బెల్కటూరు గ్రామానికి చెందిన దళిత యువకుడు వినయ్ కుమార్ మే నెల18న వివాహం చేసుకొని అదే రోజు భారత్ ఊరేగింపు చేస్తున్న సందర్భంలో దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన,

దళిత పెళ్లి కుమారుని పెండ్లి భరత్ ఊరేగింపు అడ్డుకొని,దళితులపై దాడి చేసిన అగ్రకుల కులదురహంకారులు, పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సం రాలు అవుతున్న, మెరిసిపోతున్న తెలంగాణ అని రేవంత్ రెడ్డి ఇంకో వైపు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేకంగా మన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గడ్డం ప్రసాద్ పుట్టిన సొంత గ్రామంలో దళితులు వివాహం భరత్ ఊరేగింపు చేసుకొని దురదృష్టం ఉంది.దళితులకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14 ప్రకారం,సమానత్వం,

**17 ప్రకారం కువివక్ష నిషేధ్దాం,**

21ప్రకారం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కులను అగ్రకుల పెత్తందార్లు కాలారాస్తున్న ప్రభుత్వం,పోలీస్ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డురం అన్నారు.ఘటన జరిగి 20 రోజులు గడుస్తున్నా నేటికీ ఆ గ్రామాన్ని ,సబ్ కలెక్టర్ సందర్శించక పోవడంపై అధికారులపై పలు అనుమానాలకు తావు ఇస్తుందన్నారు.ఆ గ్రామంలో దళితులకు నేటికీ దేవాలయ ప్రవేశం లేదు.ఆ గ్రామం లో కులవివక్ష,అంటరానితనందళితులపై దాడులు, దౌర్జన్యం నిరంతరం కొనసాగుతున్న ఆ దళితులు ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎస్పి ఆ గ్రామాన్ని వెంటనే సందర్శించి బాధితులను పరామర్శించి దళితులను దేవాలయం ప్రవేశం కల్పించి,నిందితులను అరెస్ట్ చెయ్యాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి గారు తక్షణమే అరెస్ట్ చేయకపోతే కేవీపీఎస్,దళిత,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షులు బలరాం పట్టణ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి

జై నరేష్ డి రాజు కుమార్ ఎమ్ హెచ్ పి ఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షులు సాదిక్ నాయకులు సమియోధిన్ బసరాజ్ మండల ఎం హెచ్ పి ఎస్ అధ్యక్షులు అమీర్ కార్యదర్శి ఖదీర్ ప్రజాసంఘాల నాయకులు విజయ్ ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు రెవెన్యూ సదస్సులలోనే పరిష్కరించాలి

**సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 13(ప్రజా జ్యోతి): భూ సమస్యలను సాధ్యమైనంత వరకు రెవెన్యూ సదస్సులోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలను స్వయంగా వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలను దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నమోదు రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ,

పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తడి చెత్త -పొడి చెత్త పై ప్రజలకు అవగాహన**

**మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**




**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 13** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల పారిశుధ్య ప్రణాళికను తూప్రాన్ మున్సిపల్ లో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పర్యవేక్షణలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ వీదుల్లో ప్రదర్శన నిర్వహించి పారిశుధ్యం,తాగునీరు, వీధి లైట్ల నిర్వహణతో పాటు వర్షాకాలంలో వ్యాపించే వ్యాదుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ ప్రాంతాలను, నివాస యోగ్యమైన, స్థిరమైన, పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేసే కోణంలో ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో, జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుధ్య, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, తూప్రాన్ పరిధిలోని 1, 5వ వార్డులో తడి పొడి చెత్త వేరు చేయు విధానంపై ప్రజలకు అవగాహణ కల్పించారు. 1వ వార్డులో డ్రైడే, ఫ్రైడే లో భాగంగా కుండలలో గాని, టైర్ లలో గాని, కుండీలలో గాని నీరు నిల్వ ఉంచరాదని, ఒకవేళ ఉన్న వెనువెంటనే మురికి నీటిని శుభ్రపరచాలని తెలిపారు, దీనితోపాటు 8వ వార్డు మురికి కాలువలు, 5వ, 6వ వార్డులలో వాటర్ లో క్లోరినేషన్ టెస్టు లను నిర్వహించారు. మున్సిపల్ పట్టణంలో డోర్ టు డోర్ ట్యాప్ కనెక్షన్ ఉన్నాయా లేదా అని అడుగుతూ పూర్తి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్స్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం

**తూప్రాన్ ప్రజా జ్యోతి జూన్ 13** మూడేళ్లు నిండిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేసే కార్యక్రమాన్ని తూప్రాన్ మండలంలోని నరసంపల్లి పాఠశాలలో నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాత్రం నూతనంగా చేరే విద్యార్థిని, విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఉపాధ్యాయులే సామూహికంగా, ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మూడు సంవత్సరాలలోపు నిండిన చిన్నారులకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో అక్షర అభ్యాసానికి బీజం వేశారు. స్కూల్‌లో చేరిన చిన్నారులకు టీచర్లు



పలకలపై అక్షరాలు దిద్దించారు. అనంతరం చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జింక మల్లేశం, మాజీ సర్పంచి కత్తుల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు విన్నారెడ్డి, ఉపాధ్యాయురాలు జ్యోతి, సెక్రెటరీ రోజా గౌడ్, అంగన్వాడీ టీచర్ చింతల సుగుణ తదితరులు ఉన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి, మరొకరికి గాయాలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 13:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన కొత్త కుమ్మరి సత్యమ్మ( 46) శుక్రవారం నాడు మధ్యాహ్నం కురిసిన వర్షం లో భాగంగా పడిన పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెంది నట్లు తెలుస్తుంది. ఈదురుగాలితో కురిసిన వర్షం వల్ల ఈ ఘటన జరిగింది. అదే సమయంలో కొత్త కుమ్మరి శ్రీకాంత్ కూడా ఆమెతో పాటు ఉన్నట్టు తెలుస్తుంది. ఈ ఘటనలో శ్రీకాంత్ కు కూడా గాయాలు అయ్యాయి..అతను కూడా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స



పొందుతున్నాడు గూడూరు గ్రామానికి చెందిన కొత్త కుమ్మరి శంకర్ భార్య సత్తెమ్మ వ్యవసాయ పనుల నిమిత్తం మృతురాల సత్యమ్మ పొలం వద్దకు వెళ్లినట్లు తెలుస్తుంది. తమకు అందిన సమాచారం మేరకు శివ్వంపేట పోలీసులు సత్యమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. కొత్త కుమ్మరి సత్తెమ్మ మృతితో గూడూరు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**మల్దకల్ జూన్ 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మంగంపేట గ్రామ సమీపాన తోట దగ్గర విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట ఆడుతున్న గ్యాంగ్ పై పోలీసులు దాడి చేసి, ఐదుగురిని అరెస్టు చేశారు. వారి నుండి ఆరు బైకులు, 7వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై నందికర్ తెలిపారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 13:** ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ట్రేసా నూతన కార్యవర్గం సభ్యులకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 2025-2028 కాలానికి మహబూబ్ నగర్ జిల్లా శాఖ ట్రేసా నూతన కార్యవర్గం శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా ఎన్నికైన మహబూబ్ నగర్ జిల్లా శాఖ ట్రేసా నూతన కార్యవర్గ అధ్యక్షు కార్యదర్శులతో పాటు ట్రేసా కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రేసా కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ ఎఓ శంకర్. శ్యాంసుందర్ రెడ్డి. బి.శ్రీనివాసులు. బి.బాలప్రసాద్.సునీల్ కుమార్ గాయత్రి. సువర్ణ.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**: డిప్యూటీ తాసిల్దార్ రాజు పటేల్**



**(నారాయణఖేడ్)ప్రజాజ్యోతి జూన్ 13:** భూభారతి రెవెన్యూ సదస్సులు రైతుల భూమి సంబంధిత సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందిస్తున్నాయని డిప్యూటీ ఎమ్మార్వో రాజు పటేల్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు బైనామా, మ్యూటేషన్, భూ రికార్డుల్లో పేర్ల తొలగింపు వంటి సమస్యలపై అర్జీలు సమర్పించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ భూభారతి చట్టం ద్వారా వేగంగా పరిష్కరించే అవకాశం ఉందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధవరెడ్డి, అధికారులు సుధాకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు తన్నయ్య, ప్రతాప్, మాణిక్య, మోజేష్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు వరం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 13** సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం.. వరమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,నాయకులు వారాల గణేష్ అన్నారు.శుక్రవారం శివ్వంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం అన్నారు,రాష్ట్ర ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ ఆవుల రాజిరెడ్డి కృషితో శివ్వంపేట మండల కేంద్రంలో 40 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరైనాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కార్యదర్శి రమాదేవి,సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,బీస్కుంది అంజయ్య,బిజిలిపురం సత్తయ్య, దావూద్ భాయ్,దేనబోయిన కృష్ణ,ప్రభు లింగం గౌడ్,అలీ,కమలయ్య గారి వెంకటేష్,బొజ్జ శీను,ఆంజనేయులు,ఈసారపు శ్రీనివాస్ గౌడ్, నారాయణ,సోను,భరత్,తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి పనులు శరవేగం,,



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 13:** శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు రాజు,మహేష్ మాట్లాడుతూ ,,,,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి సీఎం రిలీఫ్ ఫండ్స్, సన్న వడ్లకు బోనస్,ఎల్ఓసిలు,రైతుల భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం గానీ, ఉచిత కరెంటు ,యువకులకు రాజీవ్ వికాస్,గ్రామాలలో సిసి రోడ్ల మంజూరు గాని ఇలాంటి ఎన్నో పథకాలు ప్రభుత్వం ద్వారా శరవేగంగా జరుగుతున్నాయని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల పక్షపాతి అని వారి సందర్భంగా అన్నారు,పేదవాడి సొంతింటి కల నెరవేర్చడంలో ముందడుగు వేశామని వారు అభిప్రాయపడ్డారు,ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కండగారి ఆంజనేయులు,గంట ఆంజనేయులు గ్రామస్తులు,లబ్ధిదారులు ఉన్నారు

# నూతన న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి జూన్ 13(ప్రజా జ్యోతి)** నూతన నేర న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి సంపూర్ణ అవగాహన ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి సూచించారు. రాష్ట్ర డిజిపి కార్యాలయం ఆదేశాల మేరకు, ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతిలో రాష్ట్రం లోని పోలీసు శాఖ వారికి తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ వారి చే "భారతీయ న్యాయ సంహితలో కొత్త చేర్పులపై సున్నితత్వం" అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. శుక్రవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డిటిసి)లో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారుల కోసం ఆన్లైన్ లో ఏర్పాటు చేసిన ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కొత్తగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, తో పాటు భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై ప్రతి పోలీస్ అధికారికి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. ఈ నూతన చట్టాలు దేశంలో నేర న్యాయ వ్యవస్థలో సమూలమైన మార్పులను తీసుకువస్తాయని, కావున వీటిని సమర్ధవంతంగా అమలు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా, ఈ కొత్త చట్టాల యొక్క ముఖ్య ఉద్దేశ్యం శిక్షించడం మాత్రమే కాదని, బాధితులకు సత్వర న్యాయం అందించడమేనని ఆయన స్పష్టం చేసారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేర విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం, పారదర్శకతను పెంచడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, పరిగి డిఎస్పి శ్రీనివాస్, సిఐ లు,ఎస్ఐ లు , ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 13:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెద్దపట్లూరి మాధవరెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన 40 మంది నిరుపేదలకు మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్ల పట్టా సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని మాధవరెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కి చొరవ చూపిన టీపీసీసీ కార్యదర్శి. నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు దొంతి రెడ్డి నరసింహారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు పి సుధీర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్,వేణుగోపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,కుమ్మరి ఆంజనేయులు,చెవిటి నరసింహులు,నాగరాజు.ఎర్రోళ్ల కృష్ణ.తో కలిసి లబ్ధిదారులు. గ్రామస్తుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగానే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ ప్రభుత్వ పాలన విధానాన్ని ప్రజలకు వివరిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## సమస్యల పరిష్కరించడానికి భూభారతి రెవెన్యూ సదస్సు

**మండల్ ఎమ్మార్వో రవీందర్**






**మోమిన్ పెట్ జూన్ 13 (ప్రజాజ్యోతి)** గ్రామాలలో రైతుల భూముల సమస్యలను పరిష్కరించడానికి భూభారతిరెవెన్యూ నిర్వహించడం జరుగుతుందని మండల ఎమ్మార్వో రవీందర్ డిప్యూటీ ఎమ్మార్వో సురేష్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని సయ్యద్ అలీపూర్ లో ఎంకేపల్లి లో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెవెన్యూ సమస్యలు ఏవైనా తప్పు పడ్డాయి అంటే సరిచేయడానికి భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తుందని అన్నారు డాక్యుమెంట్స్ తప్పులు గాని పాస్ బుక్ లో పేరు తప్పులు సరి అయినటువంటి భూమి విస్తీర్ణం పడకపోవడం ఒకరు పేరు మీద ఉన్నది ఇంకొకరి పేరు మీద ఉండడం రావాల్సిన లావాదేవీలు రాకపోవడం ఎలాంటి ఈ సమస్యలను పరిష్కరించడానికి భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తుందని తెలిపారు విలేజ్ సెక్రటరీ సతీష్ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి డీలర్ వెంకటయ్య ఉపసర్పంచ్ మాజీ మల్లయ్య మధుసూదన్ రెడ్డి. ఆశయ.ప్రభాకర్. సుబ్రహ్మణ్యం.కిష్టయ్య.

# రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, సాగు యంత్రాలు సబ్సిడీపై అందించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్**

**కొడంగల్ జూన్ 13 ప్రజా జ్యోతి న్యూస్ :** రైతాంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, సాగు యంత్రాలు సబ్సిడీపై అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం వానాకాలం సీజన్ ముందుగానే ప్రారంభమైన నేపథ్యంలో రైతాంగమంతా ఎంతో ఆశతో వ్యవసాయ పనులు ప్రారంభించారన్నారు, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకరా కపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేస్తున్నరని, గతంలో మాదిరిగానే కల్తీ విత్తనాలతో నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, సబ్సిడీతో రైతులకు సరిపడ్డ విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం పెంచాలన్నారు, రైతులందరికీ పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించాలని అన్నారు, వెంటనే ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించాలన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎప్పుడు అమలవుతుందోనని అన్నదాతలు ఎదురుచూస్తున్నారన్నారు,పాలకుల నిర్లక్ష్యంతో ఈ పథకంపై నీలినీడలు కమ్ముకున్నాయన్నారు, వ్యవసాయంలో యంత్రాల వినియోగాన్ని పెంచి అన్నదాతలకు కూలీల ఖర్చును తగ్గించడమే కాకుండా సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన వ్యవసాయ యాంత్రీకరణ పథకం పత్తాలేకుండా



పోయిందన్నారు, మరోవైపు ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందా అని రైతులు కళ్లల్లో వత్తులేసుకొని ఎదురు చూస్తున్నారన్నారు,రైతులకు 50 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు, పనిముట్లను ప్రభుత్వం అందజేసేదని, ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం రాయితీతో ఇచ్చేవారన్నారు, ట్రాక్టర్లతో పాటు పొలం దున్నడానికి ఉపయోగపడే కల్టివేటర్, రొటోవేటర్, పవర్ టిల్లర్, వరి నాటు యంత్రాలు, పవర్ వీడర్, పురుగుల మందు పిచికారి యంత్రాలు, ఇతర వ్యవసాయ అనుబంధ పరికరాలను రాయితీపై అందించేదన్నారు, ఈ పథకాన్ని ప్రభుత్వం నిలిపివేయడంతో రైతులకు పెట్టుబడి భారం పెరిగిందన్నారు, ఒక్కో వ్యవసాయ పరికరాన్ని బయట కొనుగోలు చేయాలంటే రైతులకు పెద్ద మొత్తంలో ఖర్చు అవుతోందని ప్రభుత్వం సబ్సిడీ యంత్రాలను రైతులకు అందించాలన్నారు.

## అక్షరాభ్యాసంలో భాగంగా వెల్చాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లలచే అక్షరాభ్యాసం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట్ జూన్ 13 ప్రజా జ్యోతి** మండలంలో శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం చేయించడం జరిగింది అందులో భాగంగా వెల్చాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పిల్లలచే అక్షరాభ్యాసం చేయించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన తెలిపారు అలాగే ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన పిల్లలకు ఎటువంటి లోటు లేకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చదువు చెప్పాలని టీచర్లకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఎంఈఓ




మల్లేశం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సురేందర్ కాంగ్రెస్ నాయకులు బోవొళ్ల విజయ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## జగదేవపూర్ లో ఘనంగా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జగదేవపూర్: జూన్ 13(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ నియోజకవర్గం ఇన్ ఛార్జీ ఎఫ్ డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం జగదేవపూర్ లో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో ప్రతాప్ రెడ్డి పేరు మీద అర్చన చేయించారు. అనంతరం కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకుడు ప్రతాప్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ లు ఉపేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ రంగారెడ్డి, బిఆర్ఎస్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు , మాజీ ఎంపిటిసి కవిత



శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి బాలేషం గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు చంద్రశేఖర్, యాదవరెడ్డి, ఐలయ్యగౌడ్, కిరణ్ గౌడ్, వెంకట్రామిరెడ్డి, రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు కనకయ్య, బాలకిసాన్, బాల్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, మహేష్, గణేష్, ఎల్లయ్య, బాపురెడ్డి, కృష్ణ, శ్రావణ్ రెడ్డి, యాదగిరి, స్వామి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన అవుట్ పేషెంట్ క్లినిక్‌ను ప్రారంభించిన ఫెర్నాండెజ్ హాస్పిటల్

**బషీర్ బాగ్,జూన్13(ప్రజాజ్యోతి) :**మహిళల ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరించడంలో భాగంగా, ఫెర్నాండెజ్ హాస్పిటల్ బోగులకుంటలో నూతన అవుట్‌పేషెంట్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బషీర్ బాగ్ లోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ క్లినిక్ ఫెర్నాండెజ్ హాస్పిటల్ ప్రధాన ఆసుపత్రికి సమీపంలోనే ఉందని అన్నారు. ఇది నగర నడిబొడ్డున మహిళలు, శిశువులు, చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తుందన్నారు. ఈ కొత్త క్లినిక్‌లో అన్ని ప్రత్యేక అవుట్‌పేషెంట్ సౌకర్యాలు ఒకే చోట లభిస్తాయి. గైనకాలజీ విభాగం %ూజాణం%, ఫైబ్రాయిడ్స్, వంధ్యత్వం వంటి సమస్యలకు ప్రత్యేక సంప్రదింపులు, అత్యాధునిక అల్ట్రాసోనోగ్రఫీ-గైడెడ్ చికిత్సలను అందిస్తుంది. ఇది ఆసుపత్రిలో ఉండే సమయాన్ని, వైద్య ఖర్చులను తగ్గిస్తుంది. ఈ క్లినిక్‌లో నియోనాటాలజీ, పీడియాట్రిక్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. ఇందులో నవజాత శిశువులు, పిల్లల ఆరోగ్యాన్ని పరిశీలించడం, వారి ఎదుగుదల పర్యవేక్షణ, నిపుణుల మార్గదర్శకత్వంలో టీకాలు వేయడంతోపాటు తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. గర్భిణులు ప్రసవానంతరం కోలుకోవడానికి పెల్విక్ ఫ్లోర్, శస్త్రచికిత్స




అనంతర పునరావాసం కోసం సమగ్ర ఫిజియోథెరపీ సేవలు అందిస్తారు. ఇతర సేవలలో అల్ట్రాసోనోగ్రఫీ ద్వారా ఇన్-హౌస్ డయాగ్నస్టిక్ సేవలు, నమూనా సేకరణ, ఇన్-హౌస్ ఫార్మసీ, ప్రైవేట్ మిల్క్ ఎక్స్‌ప్రెషన్ సౌకర్యాలతోపాటు సర్టిఫైడ్ లాక్టేషన్ కౌన్సెలర్లు ఉంటారు. “కరుణ మా ప్రతి పనికి ఆధారం. గౌరవం, సానుభూతి, క్లినికల్ ఎక్సలెన్స్‌తో కూడిన ఆరోగ్య సంరక్షణను అందించే మా నిబద్ధతకు ఈ నూతన క్లినిక్ దర్పం పడుతోంది” అని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ అన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 13(ప్రజా జ్యోతి):** రాజేశ్వర్ రెడ్డి తొందరగా కోలుకోవాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ ఆకాంక్షించారు. కాలుకు శస్త్ర చికిత్స జరిగి, హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి లతో కలిసి శుక్రవారం పరామర్శించినారు.

## మన స్థాపంతో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన యువకుడు




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి జూన్ 13** పెద్ద శంకరంపేట మండలం కొత్తపేట గ్రామంలో మనస్తాపం తో చెట్టుకు ఉరి వేసుకుని భేగరి రాజు (36) మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.. పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుని భార్య బేగరి బాలమణి 12 సంవత్సరాల క్రితం ఝరాసంగం మండలం కర్కేర వాడ గ్రామానికి చెందిన రాజుతో వివాహం జరగగా భూమి విషయంలో తమ సొంత గ్రామమైన కక్కెర వాడకు వెళ్లి రాత్రి కొత్తపేట గ్రామానికి చెరుకున్నాడు..శు క్రవారం ఉదయం చేను దగ్గరికి కాళ్లకృత్యాలకని వెళ్లి మనస్తాపం తో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు..మృతుడు రాజు కు ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నారు ..మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు....

## గుంతను పూడ్చండి



**జగదేవపూర్: జూన్ 13(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో ఇళ్ల పక్కన వ్యవసాయ పొలాలకు పోవడానికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. నిత్యం ఈ రోడ్డు గుండా రైతులు ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారు. కాగా భారీ గుంత పడడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుసార్లు సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని వాపోయారు .ఇప్పటికైనా ప్రమాదం జరగకముందుకే అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని కోరుతున్నారు.

# మనబడి కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టాత్మత

### : గురుమూర్తి నగర్ పాఠశాలలో శ్రద్ధతో నిర్వహణ



**కుత్బుల్లాపూర్ జూన్ 13(ప్రజా జ్యోతి)** మనబడి కార్యక్రమనీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మంగా తీసుకొని తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యొక్క చక్కటి కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివ కుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ పాఠశాలలో నిర్వహించారు.అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను స్టూడెంట్స్ కూర్చోడానికి కార్పేట్ స్థాయి బెంచులు, ప్రైవేట్ పాఠశాల ఏ మాత్రం తక్కువ కాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందుబాటులోకి చేరడం జరిగింది .అదే విధంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రయ్య, నాగ వాణి ,రాఘవేంద్ర రెడ్డి పాఠశాల లో చదువుతున విద్యార్థులుకు త్రాగు నీటి గురించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బోర్ వెల్ మరియు స్కూల్ షెడ్ గురించి మరియు పొద్దునే స్కూల్ ప్రేయర్ గురించి మైక్ సెట్ ఈ మౌలిక సదుపాయాలు గురించి కోలన్ హనుమంత్ రెడ్డి కరస్పాండెంట్ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే స్పందించి వల కోరిక మేరకు సంబంధించిన అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో తక్షణమే అమలు చేయాలి అని ఆదేశించరు. బడిబాట కార్యక్రమంలో భాగంగా చేతుల మీదుగా చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం డివిజన్ అధ్యక్షులు గణేష్, లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి, హర్షద్, ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి, వెంకటేష్, శ్యామ్ సుందర్, సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి, భాగ్య, లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.

## ప్రతాప్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మేకల కనకయ్య



**మర్కూక్ జూన్ 13(ప్రజాజ్యోతి )** టిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి జన్మదినం సందర్భంగా శు క్రవారం మండల బిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య ఆధ్వర్యంలో ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మేకల కనకయ్యతో పాటు మాజీ సర్పంచ్ భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చారి, బిఆర్ఎస్ నేతలు సంతోష్ రెడ్డి, మల్లేశం గౌడ్, నర్సింగరావు తదితరులు ప్రతాపరెడ్డిని తమ నివాసంలో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మేకల కనకయ్య మాట్లాడుతూ ప్రజా నేత ప్రతాపరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరారు.

## పాఠశాలకు టివి అందజేత



**జగదేవపూర్: జూన్ 13(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ గుప్తా శు క్రవారం టీవీని బహుకరించారు. టిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్ చార్జి ఎఫ్ డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి జన్మదిన సందర్భంగా పాఠశాలకు టీవీని అందించినట్లు సర్పంచ్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చాలామంది వెనుకబడిన వర్గాల పిల్లలే విద్యను అభ్యసిస్తారని వివరించారు. వారికి సాంకేతిక పరిజ్ఞానంతో చదువు అందించాలన్న ఉద్దేశంతో తమ వంతు సహకారంగా టీవీని బహుకరించినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను అందించాలని సూచించారు. అలాగే విద్యార్థులు కూడా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య భోజనం అందుతుందని వివరించారు. కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, నాచారం దేవాలయం మాజీ డైరెక్టర్ బుద్ధ నాగరాజు, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ కనకయ్య, నాయకులు గణేష్, కనకయ్య, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సిస్టమ్ అందజేత



**జగదేవపూర్: జూన్ 13(ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన జగదేవ్ పూర్ లో బాలుర ఉన్నత పాఠశాలలో 1992 -93 పదో తరగతి పూర్వ విద్యార్థులు శు క్రవారం పాఠశాలకు మైక్ సిస్టం అందించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సైదులు మాట్లాడుతూ పాఠశాలకు తమ వంతుగా పూర్వ విద్యార్థులు మైక్ సిస్టం అందించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని కోరారు.. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల శ్రీధర్ శర్మ, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెస్టు ఎక్కిన బోయినపల్లి వాసి

# కార్తికేయకు పాటశాలలో గణసత్కారం

**ఎవరెస్టు ఎక్కిన విశ్వ నాథ్ కార్తికేయ పడకంటి ని సత్కరిస్తున్న సెయింట్ పీటర్స్ స్కూల్ విద్యార్థులు ,యాజమాన్యం ..**



**తోటి విద్యార్థుల తో సందడి చేస్తున్న విశ్వ నాథ్ కార్తికేయ పడకంటి**

సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్.13 ( ప్రజా జ్యోతి ): ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం మౌంట్ ఎవరెస్ట్ తోపాటు మరో ఎతైన శిఖరాలను పూర్తి చేసిన విశ్వ నాథ్ కార్తికేయ పడకంటి బోయినపల్లి వాస్తవ్యుడు అందులోను తమ పాటశాల విద్యార్థి కావడం పాటశాలకు బోయినపల్లి వాసులకు గర్వకారణం అని సెయింట్ పీటర్స్ హై స్కూల్ సీతారాం పూర్ డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు , బోయినపల్లి సెయింట్ పీటర్స్ స్కూల్ కు చెందిన విశ్వనాథ్ కార్తికేయ పడకంటి హాప్రపంచంలోనే ఎతైన షౌవరెస్టు శిఖరాన్ని అధిరోహించడు . షౌ6 సంవత్సరాలు నిండిన షౌతి చిన్న వయసులో షౌవరెస్టు శిఖరాన్ని అధిరోహించి మొదటి భారతీయుడిగా ప్రపంచం లో రెండవ అతి చిన్న వయసు కుడిగా గత నెలలో చరిత్ర సృష్టించిన కార్తికేయ శుక్రవారం బోయినపల్లి లోని తాను చదువుకున్న పాటశాలకు ఆహ్వానించారు , ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకమం లో ఘనస్వాగతం పలికారు




పాటశాల డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి. ప్రినిసిపాల్ సువర్ణ లు వారి తల్లి దండ్రు ల తోపాటు విశ్వ నాథ్ కార్తికేయ ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా విద్యార్థులు అతని తో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు . ఈ సందర్భంగా కార్తికేయ మాట్లాడుతూ .. ఈ పాటశాలలో నేర్చుకున్న నైతిక విలువలు , క్రమశిక్షణ పట్టుదల నన్ను ఈ శిఖరాలకు నడిపించాయి అని అన్నారు మనదారిలోను శక్తి వుంది అని దైర్యం పట్టుదల ఉంటే మీరందరు కూడా సాధించవచ్చు అని తోటి విద్యార్థులకు ఆత్మ విశ్వాసాన్ని కల్పించాడు , అంతరం పాటశాల డైరెక్టర్ మాట్లాడుతూ .. ప్రతి విద్యార్థి నైతిక విలువలు క్రమశిక్షణ నైతిక పునాదులను కలిగి వున్నపుడు ఈలాంటి శిఖరము నైనా అధిరోహించవచ్చు అని అన్నారు లక్షం తో జీవించు విలువలతో ఎదుగు ని శిఖరం నీకోసం ఎదురుచూస్తుంది అనడానికి ఉదాహరణ విశ్వ నాథ్ కార్తికేయ అని అభినందించాడు , కార్యక్రమం లో విధాయర్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు , సిబంది , స్నేహితులు , బంధువులు పాల్గున్నారు

# కాలనీలో అన్ని సమస్యలు పరిష్కరిస్తాం అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి
ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ నందు డ్రైన్స్ ఔట్ లేట్ సమస్యల గురించి నాయకులు,కాలనీవాసులచే పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఇట్టి ప్రశాంత్ నగర్ కాలనీ నందు సుధీర్ రెడ్డి చొరవతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకోవడం జరిగింది అని గుర్తు చేశారు.కేవలం ఒక రోడ్డు నందు ఎత్తుపల్లాలు సరిలేకపోవడంతో డ్రైన్స్ ఔట్ లేట్ లేక చిన్నపాటి వర్షానికి వర్షపునీరు నిల్చుండడం జరుగుతుంది అని గుర్తు చేశారు.కావున అట్టి డ్రైన్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి రోడ్డు వెనుక ఒక ప్రైవేటు స్థలం ఉన్న నేపథ్యంలో అట్టి స్థల యజమానులను పిలిపించి నూతన డ్రైన్స్ నిర్మాణ పనులకు వారిని ఒప్పించి తగు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో

మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ భారస అధ్యక్షులు చింతల రవికుమార్,మిట్ట రామ్మోహన్ కాలనీవాసులు బాలజీనాధ్,కరుణాకర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పరిశుభ్రత చర్యలు



జగదేవపూర్: జూన్ 13(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలం ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో శుక్రవారం ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పాఠశాల ఆవరణలో వర్షం నిలవకుండా మట్టిని పోసి పోశారు. డోజర్ ట్రాక్టర్ సహాయంతో ఎత్తు పలాలు లేకుండా సమానంగా చేయించారు. అలాగే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఎక్కడ కూడా వర్షాన్ని నిలవకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నాగమణి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక / కుకునూరుపల్లి :కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, బంతిపూలు, కొబ్బరి ఆకులు, బెలూన్లతో అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాంప్రసాద్, మండల విద్యాధికారి బచ్చలి సత్తయ్య, గజ్వేల్ మండల విద్యాధికారి కృష్ణ, సమగ్ర శిక్ష సిద్దిపేట జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ భాస్కర్, ఉపాధ్యాయులు స్వరూప, రాణి, శంకరయ్య , నాగరాణి, ప్రియలు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా మల్లేశం



జగదేవపూర్: జూన్ 13(ప్రజాజ్యోతి) జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం బిజెపి మండల పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశంను మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మండల అధ్యక్షుడు ఐలయ్య యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. పార్టీ పటిష్ట కోసం నిరంతరం సైనికులుగా పనిచేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమాలను ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. బిజెపితోనే దేశ అభివృద్ధి దేశ భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. ఉమ్మడి జిల్లా ఎంపీ రఘునందన్ రావుకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కొడంగల్ జూన్ 13 ప్రజా జ్యోతి న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్ రెడ్డిని మైనారిటీ నాయకులు సన్మానించారు. శుక్రవారం ఆయన జన్మదినం సందర్భంగా కొడంగల్ లో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో పూల మాలలు, శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురా రోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ ఖాన్, నూర్ ఖాన్, సయ్యద్ వాహేద్ రజ, రహమాత్ ఖాన్, మొహమ్మద్ రహీం, సయ్యద్ ఖాలీద్, ఇంతీయాజ్, డాక్టర్ నజీరుద్దీన్ తాహేర్, మొహమ్మద్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భంతి వ్యక్తం చేసిన బిజెపి

## కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం



**తాండూర్ జూన్ 13 ప్రజా జ్యోతి :-** దేశంలోనే అత్యంత ప్రమాదకరమైన ఘటన జరగడం బాధాకరమైన విషయమని తాండూరు బిజెపి నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ విమానాశ్రయం పరిధిలో చోటుచేసుకున్న ఘటనలో ప్రయాణికులు పైలెట్లు మృతి చెందడంతో తాండూరు బిజెపి నాయకులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. విమాన ప్రమాదంలో మరణించిన ప్రతి ఒక్కరి ఆత్మ శాంతించాలని దేవునికి ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపిటిసి సాయి రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి భద్రేశ్వర్, తాండూరు పట్టణ అధ్యక్షుడు మల్లేశం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.




# శ్రీ సూర్య డెవలపర్ టోర్నమెంట్

## యెన్కెపల్లి ఆరెంజ్ ఆర్మీ క్రికెట్ జట్టు 1 లక్ష రూపాయలు విజేత

## యువత మంచిదారిని ఎంచుకొని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

## బాకారం మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి అన్నారు



**మొయినాబాద్ :జూన్ 13 (ప్రజా జ్యోతి )** గ్రామీణ యువత క్రీడారంగంలో రాణించాలని బాకారం మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి అన్నారు,మొయినాబాద్ మండలంలోని బాకరం గ్రామ రెవెన్యూలో శ్రీ సూర్య డెవలపర్ యాజమాన్యం చేవెళ్ల నియోజకవర్గ స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించగా ఇందులో మొత్తం 13 టీములు పాల్గొనగా, శుక్రవారం ఫైనల్ కీ చేరుకున్న యెన్కెపల్లి ఆరెంజ్ ఆర్మీ, చేవెళ్ల చాంపియన్స్ 11, రెండు టీమ్స్ ఫైనల్ కు చేరుకోగా,హెూరా హెూరా కొనసాగిన మ్యాచ్ లో చివరిగా యెన్కెపల్లి ఆరెంజ్ ఆర్మీ క్రికెట్ జట్టు 1 లక్ష, రూపాయలు విజేతగా నిలిచారు, రెండవ విజేతగా చేవెళ్ల చాంపియన్ 11, టీమ్ 50వేల రూపాయలు, విజేతకు బహుమతులు అండ్డపూర్ మాజీ సర్పంచ్ గోపికృష్ణారెడ్డి, బాకారం సర్పంచ్ కొత్తపల్లి రాఘవరెడ్డి, చేతుల మీదుగా అందజేశారు, విజేతగా నిలిచిన టీమ్ ఆటగాళ్ళు, యెన్కెపల్లి క్యాపిటన్ రాజు గౌడ్(ఏ ,ఎస్, పి,) శివ, హరి ముదిరాజ్, మహేష్ చిన్న, శ్రీకాంత్, కుమ్మరి వెంకటేష్, నరేష్, నరేష్ ముదిరాజ్, సోను రెడ్డి,మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో ఉండే యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకు రావాలని సూచించారు, క్రీడలో రాణించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు, యువత మంచిదారిని ఎంచుకొని ఉజ్వల భవిష్యత్తులో నిర్మించుకోవాలని సూచించారు, విలువైన సమయాన్ని వృధా చేయకుండా అసంఘిక కార్యక్రమాలకు అలవాటు పడి జీవితాలలో ఇబ్బందుల్లోకి నెట్ట రాదని చెప్పారు, ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు, క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని అన్నారు, ఐపీఎల్ లో, ఆర్ .సి .బి, టీమ్ నెంబర్స్ 17 సంవత్సరాల తరువాత ఆర్సిబికి టైటిల్ వచ్చిందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కరుణాకర్ గౌడ్, గోపికృష్ణారెడ్డి, రాఘవరెడ్డి, చేవెళ్ల బిజెపి అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి, క్రీడాకారులు పెద్దలు పాల్గొన్నారు,

# బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

## ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ కావలి శివ



**చేవెళ్ల జూన్ 13(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం బస్సు చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శంషాబాద్ విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ కావలి శివ అన్నారు..బుధవారం అయన చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...బస్ చార్జీల పెంపుతో సామన్య ప్రజలపై విద్యార్థులపై భారం పెరుగుతుంది అన్నారు. బస్ చార్జీల పెంపుతో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం ఇంటర్ 25000 డిగ్రీ విద్యార్థులకు 50000 పీజీ కంప్లీట్ చేసిన విద్యార్థులకు 1,50,000 విద్యార్థినీలకు స్కూటీలు అందజేస్తామని హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ బస్సు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# విమాన ప్రమాద దుర్ఘటన దేశ ప్రజలను కలచివేసింది

## విమాన ప్రమాద దుర్ఘటన మృతులకు సంతాపం తెలుపుతున్న స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులతో జంపన ప్రతాప్ ..



**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ .జూన్.13 .( ప్రజా జ్యోతి ):** ఆహ్మదాబాద్ విమాన ప్రమాద దుర్ఘటన చాల బాధాకరం అని వారి కుటుంబాలకు తీరని విషాదమని బోయినపల్లి పీస్ కమిటీ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ అన్నారు ,ఆహ్మదాబాద్ విమాన ప్రమాద దుర్ఘటన లో మృతి చెందిన ప్రయాణికులకు బోయినపల్లి సర్కిల్ కార్యాలయం ఆవరణలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అద్వర్యం లో సంతాపము నిరవహించారు ఈ నేపథ్యం లో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్. జెపి యువసేన సభ్యులు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిముషాలు మౌనం పాటించారు . ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రమాద ఘటన ద్రిగ్బంతి కలిగించిందని ప్రమాదఘటనలో ప్రయాణికులతో పాటు మెడికల్ కళాశాల విద్యార్థులు మృతి చెందడం బాధాకరం అన్నారు. ఈ ఘటన దేశ ప్రజలను కలచివేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి . సురేష్. పి. ఏ. రాజు. గణేష్ టెంపుల్ కమిటీ సభ్యులు ముకేశ్ యాదవ్. వరప్రసా . రామరావు. అమిర్. రాజు. కుమార్. శశి. దాఫెధార్ విజయ్. మహేష్ రేజలింగ్ కోచ్ సాయిబాబా పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు పండగలా నిర్వహించాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఉపేందర్**

**జులై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం**

**వర్గీకరణకు మద్దతిచ్చిన అన్ని కులాలకు కృతజ్ఞతలు**

**ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం**



**యాచారం, జూన్ 13 (ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 3 దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేశారని ఈ పోరాటానికి అన్ని కులాలు మద్దతు ఇచ్చారని మద్దతిచ్చిన అన్ని కులాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. జులై 7న నిర్వహించనున్న 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సన్నాహక సమావేశాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి, ఉపేందర్ మాట్లాడారు. మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం ప్రజల్లో ఉండి అన్ని వర్గాలకు ఉద్యమం ద్వారా సేవ చేయడం వల్లే ఆయనను పద్మశ్రీ పురస్కారం వరించిందని

పురస్కారం మాదిగ జాతికి దక్కిన గౌరవం అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితాలు అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని ఆరోగ్య శ్రీ పథకం, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్ల కోసం ఇలా ఎన్నో పనులు నిదర్శనంగా నిలిచాయన్నారు. అందుకోసమే ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో పెద్ద ఎత్తున జులై 7న దండోరా జెండాలను ఎగురవేసి పండుగ వాతావరణం తలపించేలా సభలు నిర్వహించాలని చెప్పారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్ తదితరులు ఉన్నారు.

# యువత రాజకీయంలోకి రావాలి

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు యువతను గెలిపించాలి**

**యెన్కెపల్లి బిజెపి యువ నాయకుడు మహేష్ బాబు**



**మొయినాబాద్: జూన్ 13 (ప్రజా జ్యోతి )** రాబోయే మున్సిపల్ ఎన్నికలలో యువత రాజకీయంలోకి రావాలి మున్సిపల్ ప్రజలు యువతను గెలిపించాలని, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి కి చెందిన బిజెపి యువ నాయకుడు మహేష్ బాబు ముదిరాజ్ తెలిపారు, బిజెపి కార్యకర్తలు పార్టీ బలోపేతనానికి కష్టపడి పనిచేయాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయకేతనం చెందుతుందని ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి గెలుపుకు లక్ష్యంగా పనిచేయాలని మహేష్ బాబు అన్నారు,

# నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం






**ధారూర్ జూన్ 13(ప్రజా జ్యోతి )**
మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయ బృందం యాదమ్మ,అరుణ,శాంతమ్మ, సరిత,అరుణల సమక్షంలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మా పాఠశాలను తీర్చిదిద్దుతామనిప్రధానోపాధ్యాయులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు,అంగన్వాడీ టీచర్లు చంద్రకళ,జగదీశ్వరి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ. నిర్మాణ పనుల పరిశీలన . యొక్కంఎంపీడీవో రమేష్ బాబు



**కల్హే ర్. 13. జూన్. ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని బీబీపేట గ్రామంలో ఎంపీడీవో రమేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వం బలహీన బడుగు బలగాలకు సొంత కల నిజం చేయడానికి నిర్మిస్తున్న ఇంద్రమ్మ ఇళ్ల భవన నిర్మాణ పనులపై పర్యవేక్షణ పరిశీలన చేయడం జరిగింది. మరియు నూతనంగా నేర్పిస్తున్న లబ్ధిదారుల యొక్క ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ కూడా నిర్వహించడం జరిగింది . వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని తమ తరాల కొరకు నిలువ నీడ ఉండడానికి ఉపయోగపడేటట్లు. కనీసం 60 నుంచి 70 సంవత్సరాల కాలం మన్నే విధంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచనప్రాయంగా తెలిపారు. బీబీపేట గ్రామపంచాయతీ సెక్రటరీ. స్థానిక నాయకులు. లబ్ధిదారులు ఉన్నారు

# గిజిగాని నైపుణ్యం.. మట్టితో గూడు నిర్మాణం

**ఆశ్చర్యంలో ముంచెత్తిన గిజిగాడి మట్టి గూడు**

**యాచారం, జూన్ 13 (ప్రజాజ్యోతి):** ఏ ఇంజనీరింగ్ విద్యతో పని లేకుండా తనదైన నైపుణ్యంతో గిజిగాడు పక్షి మట్టితో గూడును నిర్మించుకుంది. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శుక్రవారం గిజిగాడి మట్టి గూడు నిర్మించడంతో బస్టాండ్ లో ఉన్న వారిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఒక్కో పక్షి నివసించేందుకు గడ్డిపరకలతోనూ, ఎండిన ముళ్ళకంపలతోనూ, ఎండిన పుల్లలతోను గూళ్ళను నిర్మించుకుంటాయి. అయితే గిజిగాడు పక్షి గూడు నిర్మాణం ఇందుకు భిన్నంగా, వైవిధ్యంగా మట్టి గూడును నిర్మించుకుంది. గిజిగాడు పక్షి బయట లభించిన మట్టిని తన నోటితో కరుచుకొని తెచ్చిన మట్టితో అద్భుతమైన మట్టి గూడు నిర్మించుకుంది. ఇలా నిర్మించిన గూడులోంచి గిజిగాడు లోపలికి బయటకి వెళుతున్న సన్నివేశం తిలకించే వారిని అబ్బురపరిచింది. గిజిగాడి గూడు నిర్మాణంలో ఏ ఇంజనీరు నైపుణ్యం తొంగి చూడకపోయినా ఇంజనీరింగ్ నైపుణ్యం గిజిగాడు పక్షి సొంతం అంటూ ఆశ్చర్యపోయారు. సాధారణంగా పక్షులన్నీ గూడు నిర్మించుకునే విధానం మరోలా ఉంటే మట్టితో నిర్మించిన ఈ గూడు నిర్మాణం తీరు భిన్నంగా ఉందని అభిప్రాయపడ్డారు. పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరు రవీందర్ గుప్తా సన్నివేశాన్ని తన సెల్ఫోన్ ద్వారా బంధించాడు.